వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శనివారం 6, మే, 2023 | 16 పేజీలు


# అభివృద్ధి సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ ఆదర్శం

- అభివృద్ధి సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ ఆదర్శం
- అవకాశవాద మతవాద పార్టీలను బొందపెట్టండి
- చారిత్రాత్మకమైన ఓరుగల్లు బహిరంగ సభలో ప్రజలకు పిలుపునిచ్చిన కేటిఆర్



ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా గౌరవ ముఖ్యమంత్రి కేసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమంలో దేశంలోనే ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర, ఐటి పురపాలక శాఖ మంత్రి కే.తారకరామారావు అన్నారు.

2లో..

మంత్రి కేటిఆర్‌కు స్వాగతం పలికిన నగర మేయర్, జిల్లా కలెక్టర్ 16లో..

## బిట్స్ కళాశాల నర్సింగ్ విద్యార్థి ఆత్మహత్య



నర్సంపేట, ప్రభాతవార్త మండలంలోని లక్నెపెల్లి గ్రామ శివారు బాలాజీ విద్యాసంస్థలో నర్సింగ్ విద్యార్థి శుక్రవారం సాయంత్రం ఉరివేసుకొని మృతిచెందారు.

3లో..

## సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోనే రైతురాజ్యం

మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



16లో..

పాలకుర్తి, ప్రభాతవార్త :

రైతాంగానికి తెలంగాణ ప్రభుత్వమే అండగా ఉంటుందని సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోనే రైతురాజ్యం వచ్చిందని, ప్రతిపక్షాల లేనిపోని మాటలు నమ్మితే నట్టేటా మునిగినట్టేనని రాష్ట్రష పంచాయతీరాజన శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు.




























# సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోనే రైతురాజ్యం

(మొదటి పేజీ తరువాయి..)

శుక్రవారం హన్మకొండ పశ్చిమ నియోజకవర్గంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన కేటిఆర్ సుమారు 180 కోట్ల రూపాయల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం హన్మకొండ నగరంలోని సెయింట్ గాబ్రియేల్ పాఠశాల ఆవరణంలో జరిగిన భారీ బహిరంగ సభకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో కేటిఆర్ ముఖద్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి కేటిఆర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడమే కాకుండా నేడు భారత దేశానికే తెలంగాణ దిక్సూచిగా నిలిచిందని కేటిఆర్ అన్నారు. అభివృద్ధి సంక్షేమాన్ని ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలైన బిజెపి కాంగ్రెస్, మతతత్వ అవకాశా రాజకీయాలను అడ్డం పెట్టుకిని తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అవకాశవాద మతతత్వ పార్టీలైన బిజెపి కాంగ్రెస్ పార్టీలకు తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని మంత్రి కేటిఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి ఊదిన చారిత్రాత్మకమైన ఓరుగల్లు ప్రజలు గతంలో ఉన్న ప్రభుత్వాలకు నేడు కేసీఆర్ నాయకత్వంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి తేడా ఏందో గమణించాలని రాజకీయ చైతన్యవంతులైన మేదావులు, కవులు, కళాకారులు ఆలోచించాల్సిన అవసరం ఉందని కేటిఆర్ అన్నారు. నేడు తెలంగాణ వ్యవసాయ రంగంతో పాటు పారిశ్రమిక రంగంలో పరుగులు పెడుతుందని నీళ్ల, నిధులు, నియమకాలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళుతుందని ఇది ఓర్వలేని బిజెపి కాంగ్రెస్ ఇతర పార్టీలు ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారని కేటిఆర్ అన్నారు. తెలంగాణలో రాజదాని హైదరాబాద్ తర్వాత రెండో స్థానంగా పిలువబడే ఓరుగల్లు నేడు కేసిఆర్ నాయకత్వంలో అభివృద్ధిలో ఓరుగల్లు నగరం ఉరుకలేస్తుందని వందల కోట్ల రూపాయల వ్యయంతో ఓరుగల్లు నగర ప్రజల సంక్షేమమే ద్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని వివరించారు. ఇది ఓర్వలేని కొన్ని చిల్లర పార్టీలు మత విద్వేశాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని అందుకు ఓరుగల్లు ప్రజలే కాకుండా తెలంగాణ ప్రజలు ఆయా పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని కేటిఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలోనే హైట్రిక్ దిశగా కేసిఆర్ నాయకత్వంలో ప్రజలు బిఆర్ఎస్‌కు పట్టం గడుతారని అంతే కాకుండా దేశంలో మతత్వ మోది పార్టీ అయిన మోది, బిజెపి పార్టీని, కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పడానికి కేసిఆర్ నాయకత్వంలో దేశ ప్రజలు సిద్దంగా ఉన్నారని కేటిఆర్ అన్నారు. అన్ని రంగాల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని రాభోయే ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి వినయ్‌భాస్కర్‌ను భారీ మెజారిటితో గెలిపించాలని ఓరుగల్లు ప్రజలకు మంత్రి కేటిఆర్ పిలుపునిచ్చారు, రానున్న ఎన్నికల్లో సత్య ప్రచారాలు చేయడానికి బిజెపి కాంగ్రెస్ నాయకులు వస్తున్నారని, ఎసెస్సీ పేపర్ లీకేజి చేసిన ఘనుడు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నెత్తురు పారాలని ప్రతిపక్ష పార్టీలు కుట్రలు చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత వరంగల్‌లో 2వేల పడకల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ తర్వాలో అందుబాటులో రానున్నదన్నారు. కాజిపేట కోచ్ ఫ్యాక్టరీ కోసం 150 కోట్లు ఇచ్చింది తెలంగాణ ప్రభుత్వమన్నారు. కోచ్ ఫ్యాక్టరీ కాజిపేట బదులు గుజారాత్‌కు తరళించారన్నారు. మంచినీళ్ల కోసం 645 కోట్లు కేటాయించామని బిజెపి నాయకులు వరంగల్ అభివృద్ధి కోసం ఏమి చేశారో ప్రజలకు చెప్పాలన్నారు. జన్‌ధన్ ఖాతాల్లో ఒక్క రూపాయి కూడా కేంద్ర ప్రభుత్వం వెయ్యలేదన్నారు. రానున్న ఎన్నికల్లో వినయ్‌భాస్కర్ టికెట్ ఖరారు.. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వానికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం మతం కులం పేరిట మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు. తెలంగాణ అభివృద్ధి ప్రధాత ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. కరోన వల్ల తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి దెబ్బతిన్నదని అయినా రైతులకు, పేద, బడుగు, బలహీణ వర్గాల అభ్యునతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆదుకున్న ఘనత కేవలం తెలంగాణ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. 58, 59వ జీవో ద్వారా పేదల పట్టాలు ఇస్తున్న ప్రభుత్వం తెలంగాణ అన్నారు.

## ఘనంగా రాంచంద్రునాయక్ జన్మదిన వేడుకలు

చిన్నగూడూరు, మే5, ప్రభాతవార్త

డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్(ఐ) బాధ్యులు డాక్టర్ రాంచంద్రునాయక్ జన్మదిన వేడుకలు శుక్రవారం మండలకేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కేక్ కట్‌చేసి, స్వీట్లు పంచుకొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ కంచుకోట అని రాబోయే ఎన్నికల్లో రాంచంద్రునాయక్ ఆధ్వర్యంలో డోర్నకల్‌లో పార్టీ జెండా ఎగురడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. జన్మదిన వేడుకల అనంతరం చిన్నగూడూరు గ్రామపార్టీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బత్యం రమేష్, ఉపాధ్యక్షులుగా గంగాధర్, కార్యదర్శిగా దాసరి శ్రీనివాస్, సబ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ వేడుకల్లో కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు భారాఎత్తున పాల్గొన్నారు.



## వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

కురవి, మే5, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని ప్రభుత్వపాఠశాలలో 6నుండి 10వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీస్, సైన్స్, మ్యాథ్స్, క్రీడలపై శిక్షణ ఇవ్వనున్నట్లు పాఠశాల ప్రధానోపాద్యాయులు జయసాగర్ తెలిపారు. శుక్రవారం సంబందిత శిక్షణా శిభిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. విద్యార్థులు వేసవిలో సమయాన్ని వృధాచేసుకోకుండా క్రీడలపై మక్కువ పెంచుకోవాలన్నారు. తద్వార క్రమశిక్షణ వాతావరణంలో నిలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ లక్ష్మయ్య, సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహరావు, వెంకన్న, దామోదర్, శంకర్‌నాయక్, వరదరాజులు, సాయిలు, జ్యోతి, కె.లక్ష్మయ్య, శిక్షకులు నిఖిల్‌వర్మ, ప్రత్యూష, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా రాంచంద్రునాయక్‌నాయక్ వివాహ, జన్మదిన వేడుకలు



కురవి, మే5, ప్రభాతవార్త

డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జ్, పిసిసి సభ్యులు డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్ వివాహ, జన్మదిన వేడుకలను మండలకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు నారాయణ రాజేంద్రకుమార్, ఆధ్వర్యంలో కేక్‌కట్‌చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. డోర్నకల్ కాంగ్రెస్‌పార్టీ కంచుకోట అని రాబోయే రోజుల్లో రాంచంద్రు నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌జెండా ఎగురడం ఖాయం అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నం గణేష్, మల్లయ్య, కత్తి వెంకన్న, ఆనందం, వీరన్న, వీరభద్రం, లోమ్యయ్య, రవి, దామోదర్, మల్లారెడ్డి, జనార్థన్‌రెడ్డి, లాలునాయక్, తాట్యతండ గ్రామపార్టీ అధ్యక్షుడు రమేష్‌నాయక్, అంబటి వీరభద్రంగౌడ్, మోహన్‌రావు పాల్గొన్నారు.

## కార్యదర్శులను రెగ్యులర్ చేసేంతవరకు అండగా ఉంటాం



కామేపల్లి, మే 5 ప్రభాతవార్త:

కామేపల్లి మండల కేంద్రంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు వారం రోజులుగా నిర్వహిస్తున్న సమ్మెకు మద్దతుగా బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు జాలే శ్రీనుయాదవ్ వారి దీక్షలో పాల్గొని శుక్రవారం సంఘీభావంను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనుయాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శుల కష్టాలు వర్ణనాతీతం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారి సేవలను అన్ని రకాలుగా వినియోగించుకొని నాలుగేళ్ళు పూర్తి అయినా కూడా వారిని రెగ్యులర్ చేయకపోవడం ఏంటని ప్రశ్నించారు. కార్యదర్శులను రెగ్యులర్ చేసి వారికి పూర్తి ఉద్యోగ భద్రత కల్పించాలని, లేనియెడల ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## 5రోజుల వ్యవధిలో గుండెపోటుతో అన్నా, తమ్ముడు మృతి

కామేపల్లి, మే 5 ప్రభాతవార్త:

ఒకే కుటుంబంలో అన్న దమ్ములు గుండెపోటుతో మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం బాసిత్ నగర్ గ్రామంలో చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన వివరాలు బాధిత కుటుంబీకులు, గ్రామస్తుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.... జర్పుల బాసు (41), జర్పుల రవి (38) 5రోజుల వ్యవధిలో ఇరువురు చనిపోవడంతో బాధిత కుటుంబ సభ్యుల్లో విషాదం నెలకొన్నది. ప్రభుత్వం బాధిత కుటుంబాలను ఆదుకోవాలని గ్రామస్తులు శుక్రవారం కోరారు.

## ఈజీఎస్‌లో పనులు చేసిన కూలీలకు వారాల తరబడి డబ్బులు చెల్లించడం లేదు....

## ఈజీఎస్ ఆఫీసులను ముట్టడిస్తాం...

కామేపల్లి, మే 5 ప్రభాతవార్త :

కామేపల్లి మండలం పొన్నెకల్ కరియధ కుంటలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనులు చేసిన కూలీలకు డబ్బులు 10వారాలు చెల్లించకపోవడంతో వారు నానా అవస్థలు పడుతున్నారని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి శుక్రవారం ఆరోపించారు. ఈ విషయంపై అధికారులు వెంటనే స్పందించి సంబంధిత కూలీలకు, ఎకౌంట్‌లో నగదు పడే విధంగా కృషి చేయాలని అన్నారు. అదే విధంగా మండల పరిధిలోని ఇతర గ్రామాలలో కూడా ఈజీఎస్ పనులు చేసిన కూలీలకు డబ్బులు రాక ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించని యెడల సంబంధిత కూలీలతో ఎంపీడీవో ఆఫీస్, ఈజీఎస్ ఆఫీస్లను ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.

## వ్యవసాయ భూముల్లో బెల్లంబస్తాలు

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త

కొంతమంది అక్రమ బెల్లం వ్యాపారులు ఖమ్మం జిల్లా ప్రాంతం నుండి మరిపెడ మీదుగా నిత్యం బెల్లం రవాణ అధికారుల కండ్లు కప్పి అర్ధరాత్రి ఇలాంటి ఘతకానికి పాల్పడుతుంటారు. అయితే శుక్రవారం తెల్లవారుజామున మండలంలోని మధాపురం గ్రామశివారు ప్రాంత తండాల శివారులోని వ్యవసాయ భూమిలో కొంతమంది బెల్లం అక్రమదారులు సుమారు 10బస్తాల బెల్లంతో ఒకబస్తా పటికను పడేసి పోయినట్లు స్థానికులు తెలిపారు. ఈ విషయాన్ని కురవి ఎస్సై రామును వివరణ కొరగా రైతులు ఇచ్చిన సమాచారం మేరకు వ్యవసాయ భూముల వద్దకు వెళ్లగా 10బస్తాల పటిక ఉందని, వాటిని స్వాదీనం చేసుకొని ఇలాంటి సంఘటనకు పాల్పడ్డ వ్యక్తులు ఎవరనే దానిపై ఆరా తీస్తున్నామని ఇందులో కొంతమంది సమాచారం వచ్చిందని మిగతావారి సమాచారం కోసం విచారణ చేయడం జరుగుతుందన్నారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వ్యవసాయ భూముల్లో బెల్లంబస్తాలు

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త

కొంతమంది అక్రమ బెల్లం వ్యాపారులు ఖమ్మం జిల్లా ప్రాంతం నుండి మరిపెడ మీదుగా నిత్యం బెల్లం రవాణ అధికారుల కండ్లు కప్పి అర్ధరాత్రి ఇలాంటి ఘతకానికి పాల్పడుతుంటారు. అయితే శుక్రవారం తెల్లవారుజామున మండలంలోని మధాపురం గ్రామశివారు ప్రాంత తండాల శివారులోని వ్యవసాయ భూమిలో కొంతమంది బెల్లం అక్రమదారులు సుమారు 10బస్తాల బెల్లంతో ఒకబస్తా పటికను పడేసి పోయినట్లు స్థానికులు తెలిపారు. ఈ విషయాన్ని కురవి ఎస్సై రామును వివరణ కొరగా రైతులు ఇచ్చిన సమాచారం మేరకు వ్యవసాయ భూముల వద్దకు వెళ్లగా 10బస్తాల పటిక ఉందని, వాటిని స్వాదీనం చేసుకొని ఇలాంటి సంఘటనకు పాల్పడ్డ వ్యక్తులు ఎవరనే దానిపై ఆరా తీస్తున్నామని ఇందులో కొంతమంది సమాచారం వచ్చిందని మిగతావారి సమాచారం కోసం విచారణ చేయడం జరుగుతుందన్నారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# క్రీడా పోటీలపై సమీక్షా సమావేశం

చెన్నారావుపేట, మే 5, ప్రభాతవార్త

మండల స్థాయి క్రీడా పోటీలపై శుక్రవారం సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు. త్వరలోనే సీఎం కప్ 2023 క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. తొలుత మండల స్థాయి, జిల్లా రాష్ట్ర స్థాయిలో పోటీలు జరుగనున్నాయి. ఇట్టి పోటీలను విజయవంతం చేసేందుకు గాను స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపిపి బాదావత్ విజేందర్ అధ్యక్షతన సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం క్రీడా పోటీలకు ఎంపిక చేసిన కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాల గ్రౌండ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మండల స్థాయిలో అథ్లెటిక్స్ ఫుడ్‌బాల్, కబడ్డీ, కోకో, వాలిబాల్ పోటీలు ఉంటాయన్నారు. ఇవి ఈ నెల 15, 16, 17వ తేదిల్లో ప్రారంభమవుతాయన్నారు. ఇందులో పాల్గొనేందుకు 18 సంవత్సరాల నుండి 30 సంవత్సరాల వయసు కలిగిన యువతీ యువకులు అర్హులన్నారు. గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు లభిస్తాయన్నారు. ప్రతిభ చాటిన వారిని జిల్లా స్థాయికి పంపడం జరుగుతుందన్నారు. ఇందులో ప్రవేశానికి ఎలాంటి రుసుము లేనందున ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకోవాలన్నారు. అలాగే పోటీల నిర్వాహణ కమిటీ సభ్యులు దీనిని విజయవంతం చేసేందుకు తమవంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో భారతి, తహసీల్దార్ బన్సిలాల్, సూపరిండెంట్ దయాకర్, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## వెంటనే పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలి



నల్లబెల్లి, మే 5, ప్రభాతవార్త

జూనియర్ పంచాతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఉపాధి హామి కూలీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 8వ రోజు సమ్మెలో భాగంగా నిరవధిక సమ్మెలో పాల్గొంటున్న మేడపల్లి పంచాయతీ కార్యదర్శి మద్దతుగా ఉపాధిహామి కూలీలు పని ప్రదేశంలో వారి యొక్క సంఘిభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కార్యదర్శి మాకే రావాలని, కార్యదర్శి పర్యవేక్షణ కొరవడి పలు రకాల అభివృద్ధి పనులు ఆగిపోవడం జరిగిందని కావున ప్రభుత్వం వెంటనే వారి యొక్క డిమాండ్లను తీర్చి పాలన సక్రమంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## బాధిత కుటుంబానికి బియ్యం పంపిణి



చెన్నారావుపేట, మే 5, ప్రభాతవార్త

మండలంలోని పాపయ్యపేట గ్రామంలో బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు తమవంతు సహకారం అందించారు. గ్రామానికి చెందిన జాటోతు నర్సింహ ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. ఈ మేరకు కాంగ్రెస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమవంతు సహాయంగా నగదు రూపాయలు ఐదు వేలతో పాటు 25 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు కంచ ప్రభాకర్, జిల్లా కార్యదర్శి మొగిళి వెంకటరెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు అమిరుద్దిన్, మాజీ ఎంపిటిసి ఇంద్రసేనారెడ్డి, ఉప్పరి వీరస్వామి, ఉప్పరి నర్సింహస్వామి, బత్తిని యాకాంబ్రం, ఎండి.ఫయాజ్, ఉప్పరి కొమురయ్య, రవి, బిక్షపతి, సునిల్, యూత్ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు అన్నెబోయిన అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈతకు వెళ్లి యువకుడు మృతి

పాలకుర్తి, మే5 ప్రభాతవార్త :



మండలంలోని విస్నూర్ గ్రామానికిచెందిన కైతోజు సాయి(17) ఈతకు వెళ్లి మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సాయి గత కొన్ని ఏళ్లగా మూర్చవ్యాధితో బాధపడుతున్నాడని తెలిపారు. శుక్రవారం బయటకు ఈతకు వెళ్లి బావిలో మూర్చ రావడంతో మృతిచెందినట్లు తెలిపారు. మృతుడి తల్లి పద్మ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



ఖానాపురం, మే 5, ప్రభాతవార్త

ఖానాపురం మండలంలోని బుదరావుపేట గ్రామానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు పులిగిల్ల రాజారాం అనారోగ్యంతో మృతిచెందగా ఖానాపురం బిఆర్ఎస్ నాయకులు మానసపల్లి వెంకన్న మామ కందుల వెంకటనర్సు అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా నర్సంపేట ఎమ్మెల్యే మృతదేహాలకు నివాళ్లర్పించి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకట నర్సయ్య, నర్సంపేట ఏఎంసీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్, రైతుబంధు మండల కన్వీనర్ కుంచారపు వెంకటరెడ్డి స్థానిక సర్పంచ్ కూస ప్రవీణ్, ఎంపిటిసి షేక్ సుభాన్‌బీ-మౌలానా, రైతుబంధు జిల్లా కమిటీ సభ్యులు బొప్పిడి పూర్ణచందర్‌రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మచ్చిక అశోక్, షేక్ యాకుబ్‌పాషా, రెండు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## బిట్స్ కళాశాలలో నర్సింగ్ విద్యార్థి ఆత్మహత్య

నర్సంపేట, మే 5, ప్రభాతవార్త



మండలంలోని లక్నెపెల్లి గ్రామ శివారు బాలాజీ విద్యాసంస్థల్లో నర్సింగ్ విద్యార్థి శుక్రవారం సాయంత్రం ఉరివేసుకొని మృతిచెందారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లా మెట్‌పల్లి పట్టణానికి చెందిన జోగ ప్రణయ్ బాలాజీ విద్యా సంస్థల్లో నర్సింగ్ విభాగంలో నాల్గవ సంవత్సరం చదువుతున్నారు. ఆయన తన స్నేహితులతో కలిసి నర్సంపేటలోని రూమ్‌లో అద్దెకుంటూ రోజు విద్యార్థులతో కళాశాలకు వచ్చి పోతుంటారు. శుక్రవారం కళాశాలకు వచ్చిన ప్రణయ్ తరగతి గదిలో ఉరివేసుకొని మృతిచెందారు. స్థానిక పోలీసులు మృతదేహాన్ని నర్సంపేట పట్టణంలోని మార్చురి గదిలో భద్రపరిచారు. మృతుని తరుపున ఫిర్యాదు కానందున పోలీసులు కేసు నమోదు చేయలేదు.

# నేరాలు-దారుణాలు

## అక్కల్‌చెడలో కంటివెలుగు శిబిరం ప్రారంభం



చెన్నారావుపేట, మే 5, ప్రభాతవార్త

మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో కంటివెలుగు శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. రెండో విడుత కంటివెలుగులో భాగంగా చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గ్రామ సర్పంచ్ తూటి పావని ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామస్తులు వినియోగించుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు శిబిరానికి వచ్చి కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని డా.సరోజ, సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌ల ఐక్యతకు మెపా కృషి



చెన్నారావుపేట, మే 5, ప్రభాతవార్త

ముదిరాజ్‌ల ఐక్యతకు మెపా తనవంతు కృషి చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులి దేవేందర్ అన్నారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉగాది డైరి క్యాలెండర్ ఆవిష్కరణ శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెపా కార్యక్రమాలు మండలంలో తొలిసారిగా ప్రారంభమయ్యాయన్నారు. నాటి నుండి నేటి వరకు నిరంతరం తమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. ఇందుకు మండలంలో ముదిరాజ్‌ల సహకారం తోడ్పాటు ఎంతో ఉందన్నారు. ఇందుకు తమవంతు బాధ్యతగా సంఘం అభివృద్ధితో పాటు సభ్యుల అభ్యున్నతికి పాటుపడుతామన్నారు. మెపా సేవా కార్యక్రమాలు చేపడుతూ పలువురికి అండగా నిలుస్తుందన్నారు. రానున్న రోజుల్లో ముదిరాజ్‌లను బీసీ డీ నుండి బీసీ ఏలోకి మార్చేందుకు తమవంతు పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కుమారస్వామి, మంద శంకర్, అశోక్, సురేష్, శివకోటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్



నర్సంపేట, మే 5, ప్రభాతవార్త

వరంగల్ జిల్లాలో మంత్రి కేటీఆర్ పర్యటనలో భాగంగా నర్సంపేట కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేసి నర్సంపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, వేముల సారంగంగౌడ్, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి మొటం రవికుమార్, చిప్పనాగ, 14వ వార్డు అధ్యక్షులు మహ్మద్ బాబా, 23వ వార్డు అధ్యక్షులు పెద్దపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాటారం వార్త

## గడీల పాలనను విముక్తి చేయడానికే తెలంగాణ భరోసా సభ

**-బిఎస్‌పి మహాముత్తారం మండల అధ్యక్షుడు రామగిరి రాజు**

*మహాముత్తారం, మే 5, ప్రభాతవార్త*



రేపు హైదరాబాద్‌లో జరుగనున్న తెలంగాణ భరోసా సభకు వేలాదిగా తరలి రావాలని బిఎస్‌పి మహాముత్తారం మండల అధ్యక్షుడు రామగిరి రాజు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని నిమ్మగూడెం గ్రామంలో బహిరంగ సభ గోడ ప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడం కోసం బిఎస్‌పి జాతీయ అధ్యక్షురాలు ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి బెహంజీ కుమారి మాయవతి 36మంది బిఎస్‌పి ఎంపిలతో లోక్‌సభలో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు మద్ధతు ఇచ్చినట్లు తెలిపారు. 1300అమరవీరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ ప్రస్తుతం కేవలం ఒక కుటుంబం మాత్రమే భోగాలు అనుభవిస్తుందని ఆరోపించారు. అవినీతి, మోసాలతో విసిగేసిన తెలంగాణ ప్రజలకు భరోసా కల్పించాలని మాయవతి వస్తున్నట్లు వారు తెలిపారు. కావున ఇట్టి సభకు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, బహుజనులు స్వచ్ఛంధంగా తరలి రావాలని కోరారు. ఈకార్యక్రమంలో బిఎస్‌పి మండల నాయకులు జనగామ మహేష్, జనగామ సంతోష్, యూత్ అధ్యక్షుడుఉడ పులియ తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల రక్షణ చట్టాలపై అవగాహన

*మొగుళ్లపల్లి, మే 5, ప్రభాతవార్త*

వయోవృద్ధుల రక్షణ ఆహార భద్రత చట్టాలపై శుక్రవారం మడంలకేంద్రంలోని రైతువేదికలో సర్పంచ్ మోటే ధర్మరావు అధ్యక్షతన అవగాహన సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా సిడిపిఓ అవంతి హజరై మాట్లాడారు. వయోవృద్ధులకు పోషణ, రక్షణ, ఎలాంటి నిరాధారణకు గురైన వారి యొక్క సమస్యలను గ్రామ, మండల స్థాయిలలోనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులను పట్టించోకుండా ఉన్నవారిపై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. తల్లిదండ్రుల చేత బలవంతంగా ఆస్తి పేపర్ల మీద సంతకాలు పెట్టించుకొని రిజిస్ట్రేషన్ చేయించుకున్న కూడా తిరిగి మళ్లీ వారి పేరు మీదనే రిజిస్ట్రేషన్ చేయించే అవకాశం కూడా ఉందని వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి యారా సుజాత-సంజీవ రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ సునీత, ఎంపిడిఓ కృష్ణవేణి, ఏపిఓ కుమార స్వామి, ఏపిఎం రవి వర్మ, ఎంపిటీసీ వెంకటేశ్వర రెడ్డి, యంఎస్‌కే కో-ఆర్డినేటర్ మమత, అంగన్‌వాడీ టీచర్‌లు, ఐసిడిఎస్ సూపర్ వైజర్‌లు రజిత, మాధవి, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# యువత విశాల దృక్పథంతో ఆలోచించాలి

*హాసన్‌పర్తి ప్రభాతవార్త మే 05:*




చదువుకునే యువతీ యువకులు భారతదేశ అభివృద్ధి కోసం విశాల దృక్పదయును కలిగి ఆవిష్కరణల చేయాలని ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సూచించారు. శుక్రవారం హసన్ పర్తి సమీపంలోని కాకతీయ ఇన్స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడుతూ మన దేశం కన్నా ఎంతో వెనుకబడి ఉన్న దేశాల గొప్ప ఆవిష్కరణలు చేసి ముందంజంలో ఉన్నాయని మనం మాత్రం చిన్న అపోహలకు తావిస్తూ కులాలు మతాలు దేవుళ్ళు దయ్యాలు అంటూ ఇక్కడే పడి ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రతిఒక్క విద్యార్థి చురో పదిమందికి ఉపాధిని కల్పించే దిశగా ఆవిష్కరణలు చేసే ఆలోచనను పెంచుకోవాలని సూచించారు. ఏదో ఒక ఉద్యోగం సంపాదించడం ధ్యేయంగా పెట్టకోకుండా కొంత కష్టమైనా నూతన ఆవిష్కరణల వైపు ఆలోచన చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మీ కాంతాతరావు, ఎమ్మెల్యేలు వినయ్ భాస్కర్, ఆరూరి రమేష్, ఉడతల సతీష్ బాబు, శంకర్ నాయక్, కడియం శ్రీహరి, పార్లమెంటు సభ్యుడు పసునూరి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

**-కార్యదర్శుల సమ్మెకు పంచాయతీ సిబ్బంది సంఘీభావం**

*కాటారం, మే 5, ప్రభాతవార్త*



జేపిఎస్, ఓపిఎస్‌లను వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలని చేపట్టిన సమ్మెకు శుక్రవారం గ్రామ పంచాయతీ సిబ్బంది సంఘీభావం చేపట్టి వారి డిమాండ్‌లను నెవరేర్చాలని మండలంలోని కారోబర్లు, గ్రామ పంచాయతీ సిబ్బంది డిమాండ్ చేశారు. ఈసందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బంది మాట్లాడుతూ..పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కోంటున్న సమస్యలు, వారికి జరిగే అన్యాయాల గూర్చి ధీక్ష శిభిరం వద్ద వారు మాట్లాడారు. సమ్మె కొనసాగిస్తున్న పంచాయతీ కార్యదర్శులకు గ్రామ పంచాయతీ సిబ్బంది తరపున వారికి అన్ని విధాలుగా అండదండలు ఉంటాయని హామీ ఇచ్చారు. కోవిడ్ సమయంలో కార్యదర్శులు చేసిన సేవలకు జాతీయ అవార్డులు తెచ్చిపెట్టారని గుర్తు చేశారు. కానీ పంచాయతీ కార్యదర్శుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపే చూస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో కారోబర్‌ల సంఘం మండల నాయకులు దామోదర్, దామెరకుంట, గుండ్రాత్‌పల్లి, జాదరావుపేట గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే గండ్ర జన్మదిన వేడుకలు

*చిట్యాల, మే 5, ప్రభాతవార్త*

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి 58వ జన్మదిన వేడుకలను మండలకేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం సివిల్ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ గొర్రె సాగర్, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు మెరుగు సంపత్, మడికొండ రవీందర్‌రావు, ఏరుకొండ రాజేందర్, ఎంపిటీసీ కటుకూరి పద్మ-నరేందర్, సర్పంచ్‌లు పూర్ణచందర్ రావు, పుట్టపాక మహేందర్, కర్రె మంజుల-అశోక్ రెడ్డి, కామిడి రత్నాకర్ రెడ్డి, చింతల శ్వేత-సుమన్, పువ్వాటి రాణి-వెంకటేశ్వర్లు, దామరబోయిన నారాయణ రావు, దుప్పటి రజిత-శ్రీనివాస్, నాయకులు పిట్ట సురేష్ బాబు, అల్లం రవీందర్, గుండా రవీందర్, చిలుముల రమణా చారి, పెరుమాండ్ల రవీందర్, కాట్రేవుల కుమార్, పిట్టల రాజమౌళి, రాకేష్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను పోషించలేని వారి ఆస్తులు జప్తు

**-సిడిపిఓ ఆర్.రాధిక**

*కాటారం(మహదేవపూర్), మే 5, ప్రభాతవార్త*



వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులను కంటికి రెప్పలా కాపాడుకోవాలని, పోషించలేని కొడుకులకు వారసత్వంగా వచ్చిన ఆస్తులను జప్తు చేయడం జరుగుతుందని సిడిపిఓ ఆర్.రాధిక అన్నారు. వయోవృద్ధుల ఆహార, ఆరోగ్యం, వ్యక్తిగత విషయాలపై మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహదేవపూర్ ఎంపిపి రాణిబాయి-రామారావు అధ్యక్షతన చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సదస్సును నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 60ఏండ్ల పైబడిన వయోవృద్ధుల యోగక్షేమాలు కుమారులు చూడాలని సూచించారు. ఎలాంటి ఆస్థిపాస్తులు, వారసత్వం లేనివారి యోగక్షేమాలు చూడడం జరుగుతుందని చెప్పారు. వయోవృద్ధుల సంక్షేమం కోసం ఉన్న చట్టాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు జడ్పీ డిప్యూటీ సిఈఓ రఘువరణ్, జడ్పీటీసీ గుడాల అరుణ-శ్రీనివాస్, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల తిరుతపి రెడ్డి, యంపిడిఓ ఏలేశ్వరం రవీంద్రానాథ్, యంపిఓ ప్రసాద్, ఏపిఓ రమేష్, ఏపిఎం రవీందర్, కళ్యాణీ, అనూష, ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌లు బి.రమాదేవి, యం.నాగమణి, సర్పంచ్ శ్రీపతి బాపు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## టిజీవో ఆధ్వర్యంలో కేటీఆర్ కు ఘనస్వాగతం

*వరంగల్ ప్రభాతవార్త మే 05:*

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పలు అభివృద్ధి పనుల ప్రాదంభానికి రాష్ట్ర ఐటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ను ఉమ్మడి వరంగల్ జిల్లా టీజిఓ కో ఆర్డినేటర్ ఎన్నమనేని జగన్ మోహన్ రావు నేతృత్వంలో ఘనంగా స్యాగతం పలికారు. అనంతరం ఉమ్మడి జిల్లా టిజీవో ఉద్యోగుల పరిస్థితిని కటీఆర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కార్యదర్శిడాక్టర్ ప్రవీణ్ కుమారన, రాష్ట్ర కార్యదర్శి కోలా రాజేష్ కుమార్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రటర్ పెరుమాండ్ల రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మాణిక్య పూర్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం

*భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 05:*

మాణిక్య పూర్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రంను శుక్రవారం మండల పరిధిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించగా మొదటగా మాణిక్య పూర్ గ్రామంలో సర్పంచ్ వేల్పుల రవీందర్ గాంధీనగర్ సర్పంచ్ తాళ్లపల్లి తులసమ్మ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు యొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆధార్ కార్డు బ్యాంక్ పాస్ బుక్ పట్టాదారు పాసుబుక్ జిరాక్సు తీసుకొని రావాలని నాణ్యమైన పంటకు అధిక ధర లభిస్తుందని రైతులను అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు శేఖర్, ఉపాధ్యక్షులు సారయ్య, ఉప సర్పంచ్ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సాగర్, కెవికె



సమన్వయకర్త సతీష్, సూపర్వైజర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజ్ చేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, మే5 ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో 12విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి శుక్రవారం కేయూ ఇంజనీరింగ్ కో-ఎడ్యుకేషన్ ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేయూ కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1335మంది కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 2015సంవత్సరంలో యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను సర్క్యులర్ రూపంలో తీసుకోవడం జరిగింది కానీ ఈరోజు వరకు కూడా రెగ్యులరేషన్ కాకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు.




తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో కేయూ కాంట్రాక్టు లెకర్చర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆర్డిప్రసాద్, డాక్టర్ మధుకర్‌రావు, డాక్టర్ లక్ష్మీప్రసన్న, డా.కల్పన, మంజుల, డాక్టర్ కొమురయ్య, డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ విజయ్‌రాజేష్, స్వప్న, వీణ, వందన, సౌజన్య, లక్ష్మణ్‌నాయక్, దయాకర్, శివప్రసాద్, అమరేందర్, రాజన్‌బాబు, డాక్టర్ రామచందర్, శ్రీలత, శ్రీధర్‌కుమార్, భాగ్యలక్ష్మి, రాజశ్రీ, ఫరైన్‌ఫాతిమా, శైలజ, యశ్వంతర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేయూలో బుద్ధ పూర్ణిమ

ఎడ్యుకేషన్ కేయూ, మే5 ప్రభాతవార్త :



కోరికలు, దుఃఖానికి కారణం.. అలాంటి కోరికలు ఉండకూడదని, ఎదుటి వారి దుఃఖమునకు మనం కారణం కాకూడదని కేయూ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య గాదె సమ్మయ్య అన్నారు. శుక్రవారం బుద్ధపూర్ణిమ సందర్భంగా గాదెసమ్మయ్య మాట్లాడుతూ యోగ, ధ్యానం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయని, అజ్ఞానం వలన భయం ఉంటుందని, భయం వల్ల మూఢనమ్మకం ఏర్పడుతుందని, మూఢనమ్మకాల వల్ల బ్రతుకు దుర్భరమవుతుందన్నారు. విశ్వమానవాళి సహనాన్ని, ప్రేమతత్వాన్ని, అహింసను, శాంతిని పంచిన బుద్ధుని బోధనలు సదా ఆచరణయం అన్నారు. ఆ మహోనీయుని బాటలో ప్రతీ ఒక్క విద్యార్థిని విద్యార్థులు నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆచార్య కృష్ణవేణి మాట్లాడారు. బుద్ధపూర్ణిమ కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టడీసెంటర్ డైరెక్టర్ ఎల్‌పీ.రాజ్‌కుమార్ నిర్వహించారు. కార్యక్రమంలో ఆచార్య శమత, డా.ప్రియాంక, డా.సుకన్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కంట మహేశ్వర స్వామి గుడి నిర్మాణానికి భూమిపూజ

రాయపర్తి, మే 5, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు మండలంలోని కొలన్‌పల్లి గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్యదైవం కంఠమహేశ్వరస్వామి గౌడ్ నిర్మాణానికి శుక్రవారం జడ్పీటిసి రంగుకుమార్‌గౌడ్ భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఆలకుంట్ల రాజేందర్, పిఎసిఎస్ చైర్మన్ చిట్యాల వెంకటేశ్వర్లు, గ్రామ పార్టీ అధ్యక్షుడు వంగళ నర్సయ్యగౌడ్, గౌడ కులస్తులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దమ్ములేని కేటీఆర్ అక్రమ అరెస్టులు చేయిస్తున్నారు..!

**-కేయూ జాక్‌చైర్మన్ తిరుపతియాదవ్**

ఎడ్యుకేషన్ కేయూ, మే5 ప్రభాతవార్త :




విద్యార్థుల సమస్యలు పట్టించుకోకుండా విద్యార్థుల సమస్యలను ప్రశ్నిస్తున్నందున దమ్ములేని కేటీఆర్ అక్రమ అరెస్టులు చేయిస్తున్నారని కేయూ జాక్‌చైర్మన్ తిరుపతియాదవ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. విష్ణుప్రియా గార్డెన్‌లో మిత్రుని వివాహ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థి నాయకులు కేయు జాక్‌చైర్మన్ ఇట్టబోయిన తిరుపతియాదవ్, టీజీవీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్, బీఎస్ఎఫ్ కేయూ అధ్యక్షులు కళ్లెపెల్లి ప్రశాంత్‌లను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. ఈసందర్భంగా తిరుపతియాదవ్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలు పట్టించుకోకుండా విద్యార్థుల సమస్యలను ప్రశ్నిస్తున్నందున దమ్ములేని కేటీఆర్ అక్రమ అరెస్టులు చేయిస్తున్నారని మండిపడ్డారు. అక్రమ అరెస్టులతో విద్యార్థిసంఘం నాయకులను నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. 30లక్షల మంది నిరుద్యోగుల పేపర్‌లీకేజీ వ్యవహారం పైన స్పందించని ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో విద్యార్థి, నిరుద్యోగులు యువతే మీ ప్రభుత్వంను బొందపెట్టడం ఖాయం అన్నారు. మంత్రులు జిల్లాలో అడుగు పెట్టాలంటే ప్రజలకోసం పనిచేస్తున్న వారు అయితే ముందస్తు అరెస్టులు ఎందుకు చేస్తుందో చెప్పాలన్నారు. నాడు ఉద్యమ కేంద్రాలు అయిన యూనివర్శిటీలను నిర్వీర్యం చేసిన కేసీఆర్ ప్రభుత్వానికి యూవర్శిటీలో చదువుతున్న విద్యార్థులే తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి

రాయపర్తి, మే 5, ప్రభాతవార్త



వరంగల్ జిల్లా రాయపర్తి మండలం బాలునాయక్‌తండా గ్రామ సర్పంచ్ బానోతు జగన్ నాయక్ తల్లి బానోతు సత్తెమ్మ శుక్రవారం అనారోగ్యంతో మరణించగా వారి ప్రార్ధీవా దేహానికి నివాళ్ల అర్పించి, కుటుంబ సభ్యులను రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, సన్నూరు సర్పంచ్ నలామాస సారయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధిహామి పనులను సద్వినియోగం చేసుకోవాలి

పర్వతగిరి, మే 5, ప్రభాతవార్త



ఉపాధిహామి పనులను వ్యవసాయ కూలీలు, రైతులు, గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడివో చక్రాల సంతోష్‌కుమార్ అన్నారు. మండలంలోని వడ్లకొండ గ్రామపంచాయతీలో జరిగే ఫారంఫండ్ ఉపాధిహామి పనిని ఎంపిడివో చక్రాల సంతోష్‌కుమార్ పరిశీలించారు. ఉపాధిహామి పనికి హాజరైన కూలీలు హాజరు తీసుకొని వారితో మాట్లాడారు. వారు ఖచ్చితంగా ఆరు గంటల పాటు పని చేయాల్సిందిగా చూసించారు. వ్యక్తిగత పనులు, నీటి సంరక్షణ పనులు ఎక్కువ సంఖ్యలో చేపట్టవలిసినదిగా తెలియజేశారు. ఎంపిడివో వెంట పంచాయతీ కార్యదర్శి సునీల్, క్షేత్ర సహాయకులు రజిత ఉన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

పర్వతగిరి, మే 5, ప్రభాతవార్త



పర్వతగిరి మార్కెట్ యార్డులో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రజాప్రతినిధులు అధికారులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాలతి సోమేశ్వరావు, జడ్పీటిసి బానోతు సింగిలాల్, జడ్పీకోఆప్షన్ సభ్యులు సర్వర్, రైతుబంధు కోఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్, ఫ్యాక్స్ చైర్మన్ మనోజ్‌గౌడ్, డిసివో సంజీవరెడ్డి, సీఈవో సురేష్, ఎంపిటిసిలు మాడుగుల రాజు, బొట్ల మహేంద్ర, వైస్ చైర్మన్ సందెల నవీన్, డైరెక్టర్లు లక్ష్మయ్య, గంగాధర్‌రావు, లక్ష్మినారాయణ, కిష్టయ్య, రంగుకుమార్, దొనికెల కొమురయ్య, డాక్టర్ శ్రీనివాస్, ధర్మయ్య, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల అక్రమ అరెస్టులు సరికావు

పర్వతగిరి, మే 5, ప్రభాతవార్త

అకారణంగా కాంగ్రెస్ నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య వ్యతిరేకమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్ అన్నారు. రెండు రోజుల నుండి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలను పోలీసులు అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. కేటిఆర్ కుటుంబం ఎవ్వరు జిల్లాకు వచ్చినా కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేయడం ఈ ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. జిల్లాలో రాష్ట్ర మంత్రులు పర్యటించినప్పుడు లేని భయం ఒక కల్వకుంట్ల కుటుంబానికి ఎందుకింత భయమన్నారు. జిల్లా అర్బన్ జిల్లా యూత్ ఉపాధ్యక్షులు అనిల్, యూత్ అధ్యక్షుడుకృష్ణ, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నరకుడు రవీందర్, ఎంపిటిసి సూరం రమేష్, పత్తి రేవతికుమార్, గట్ల వెంకటేశ్వర్లు, బొక్కల ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ ప్రమాదాల నుండి రక్షించుకుందాం..!

**భద్రతా సూచనలు పాటిద్దాం..!**
**- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

నర్సంపేట, మే 5, ప్రభాతవార్త
విద్యుత్ భద్రతా వారోత్సవాల సందర్భంగా విద్యుత్ ప్రమాదాల నివారణ, విద్యుత్ భద్రత ప్రమాణాలపై నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రసంగించారు. విధి నిర్వహణలో భద్రతా చర్యలను తప్పక పాటిస్తామని నేటి వారోత్సవాల సందర్భంగా సభకులచే ప్రమాణం చేయించిన సంస్థ ఉన్నతాధికారులు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ సంస్థ పరిధిలో అనేక సందర్భాల్లో సంభవించిన విద్యుత్ ప్రమాదాలు మాకెంతో ఆందోళన, ఆవేదనను కలిగించాయన్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో ఈదురుగాలుల వలన స్తంభాలు విరిగిపోవడం అదేవిధంగా అనేక రకాల ప్రకృతి వైపరీత్యాల కారణంగా తీగలు తెగిపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోవడం, ఎర్తింగ్ విఫలం కావడం తదితర లోపాల చేత అజాగ్రత్తతో వ్యవహరించడం వలన వినియోగదారులు, ఉద్యోగులు ప్రమాదాలకు లోనవుతున్నారన్నారు. విద్యుత్ ప్రమాదాల్లో అనేక మంది సంస్థకు చెందిన ఉద్యోగులు, రైతులతో పాటు సామాన్య ప్రజలు మృత్యువాత పడిన సంఘటనలు చాలా చూస్తున్నామన్నారు. అత్యంత ప్రమాదకరమైన రంగంలో విధులు నిర్వర్తించే ఉద్యోగులు జాగ్రత్తతో మెలగాలని అందుకు సంబంధించిన భద్రతా చర్యలు తప్పక పాటించాలని ఈ సందర్భంగా కోరారు. విద్యుత్ అంతరాయం ఏర్పడిన సందర్భంలో ప్రజలచే ఒత్తిడి ఉండడం సహజం. అట్టి సందర్భంలో ఎలాంటి ఆందోళన చెందకుండా అనుభవజ్ఞులైన ఉద్యోగుల యొక్క సహకారంచే ప్రమాదాలను నివారించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వ్యవసాయానికి అందించే విద్యుత్ వలన రైతుల పంట పొలాల్లో మోటార్ల



షాట్ సర్క్యూట్, పంట పొలాల్లో స్తంభాలు, విరిగిపోవడం, కరెంటు తీగలు తెగిపోవడం లాంటి విషయాల్లో తక్షణమే స్పందించాలన్నారు. గృహాల్లో వినియోగదారులు అనేక సందర్భాల్లో విద్యుత్ షాక్ గురై ప్రాణాలు కూడా కోల్పోవడం జరుగుతుంది. విద్యుత్ వినియోగంపై జాగ్రత్తలు పాటించే విధంగా వారికి అవగాహన కల్పించేందుకు డిపార్ట్మెంట్ కృషి చేయాలని కోరారు. ఎక్కడైనా విద్యుత్ ప్రమాదం సంభవిస్తే అక్కడ ప్రమాద హెచ్చరికలు జారీ చేసే నివారణ చర్యలు చేపట్టి ప్రమాదాన్ని అరికట్టాలన్నారు. నర్సంపేట డివిజన్లో ఎక్కడ కూడా విద్యుత్ అంతరాయం లేకుండా, సంబంధిత ఉద్యోగులంతా కష్టపడుతూ వారి విధుల్లో సమర్థవంతంగా రానిస్తున్న సందర్భంగా ఎమ్మెల్యే వారిని అభినందించారు. ఇదే విధంగా ప్రజాప్రతినిధులు, ప్రజల సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. వారోత్సవాల సందర్భంగా నేడు నిర్వహించిన విద్యుత భద్రతా చర్యల కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఎస్ఈ, మధుసూదన్‌రావు, డీఈలు ఆనందం, సదానందం, హర్షి, ఏడీఈలు అన్ని మండలాల ఏఈలు, సబ్ ఇంజనీర్స్, స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల హెచ్చరికలు బేఖాతర్..!

**కలెక్టర్ అనుమతి ఇచ్చారంటూ నిర్మాణం చేపడుతున్న డాక్టర్**

నర్సంపేట, మే 5, ప్రభాతవార్త
ఒక పక్క యదేచ్ఛగా ఎస్సారెస్పీ కాల్వను ఆక్రమించుకొని దానిపై అనుమతులు లేకుండా ఎంచక్కా నిర్మాణాలు చేపట్టారు. మరోపక్క కాల్వ పక్కనే ఎలాంటి అనుమతులు లేకుండా ఫంక్షన్‌హాల్‌ను నిర్మిస్తున్న ఒక ప్రైవేటు వైద్యుడు అధికారుల హెచ్చరికలను ఖాతరు చేయకుండా తనకు కలెక్టర్ అనుమతి ఇచ్చిందంటూ ఎంచక్కా నిర్మాణాలు కొనసాగిస్తూనే ఉన్నాడు. వివరాల్లోకి వెళితే మండలంలోని రాములు నాయక్‌తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఒక ప్రైవేటు డాక్టర్ భూముల నుండి ఎస్సారెస్పీ డిబిఎం 40/1 ఉపకాల్వ పరిధిలోని 1ఎల్ కాల్వపై అనుమతులు లేకుండానే అందమైన నిర్మాణాన్ని చేపట్టి యదేచ్ఛగా వాడుకుంటున్నారు. దీంతో రైతులకు ఉపయోగపడాల్సిన కాల్వ నీరు రాకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అంతేకాకుండా కాల్వ పక్కనే సంబంధిత గ్రామ పంచాయతీ అనుమతులు తీసుకోకుండానే నిర్మాణం చేపడుతున్నారు. ఇట్టి విషయమై గతంలో ఆరోపణలు రావడం వల్ల సంబంధిత ఎస్సారెస్పీ ఈఈ, డీఈ, ఏఈలు కాల్వను పరిశీలించి కాల్వపై అనుమతులు లేకుండా కట్టడాలు తీసివేయాలని హెచ్చరికలు జారీ చేశారు. అయినప్పటికీ ఆ వైద్యుడు ఏమాత్రం చలించకుండా కాల్వపై నిర్మాణాలను అలానే ఉంచాడు. అదేవిధంగా ఫంక్షన్ హాల్ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు లేవని వచ్చిన ఆరోపణల దృష్ట్యా గ్రామ పంచాయతీ అధికారులతో పాటు మండల అధికారులు సైతం అనుమతి లేని నిర్మాణాన్ని ఆపాలని నోటీసులు జారీ చేశారు. తాను టిపిసిసి అప్రూవల్ తెచ్చుకున్నానని చెప్పిన డాక్టర్ కొద్ది రోజులు పని ఆపి తిరిగి మళ్లీ పనులు మొదలు పెట్టాడు. అటు ఎస్సారెస్పీ అధికారులు, ఇటు పంచాయతీ అధికారులు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ పట్టించుకోకుండా



తాను కలెక్టర్ నుంచి అనుమతులు తెచ్చుకున్నానని ఎవరికీ బయపడకుండా ఆ డాక్టర్ ఎంచక్కా నిర్మాణాలు చేపడుతూనే ఉన్నారు. ఇట్టి విషయమై ఎస్సారెస్పీ ఎఇ కిరణ్మయిని పాత్రికేయులు వివరణ కోరగా కాల్వపై అక్రమ కట్టడాలు పరిశీలించి ఆ వైద్యునికి నోటీసులు ఇచ్చామని అదేవిధంగా కాల్వ స్థలంలో ఫంక్షన్‌హాల్ నిర్మాణం చేపడుతున్నారని స్థానిక తహసీల్దార్ ఆర్డీవోలకు ఫిర్యాదు చేశామని అయినప్పటికీ ఆ డాక్టర్ నిర్మాణాలు చేపడుతుండగా అతనిపై పోలీస్‌స్టేషన్లో సైతం ఫిర్యాదు చేయగా స్థానిక ఎస్ఐ లక్ష్మి కూడా వాటిని పరిశీలించారన్నారు. అనుమతులు లేని నిర్మాణాలను ఆపడం కోసం డిసిపిపి అప్రూవల్ రాకుండా తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

**పలు అభివృద్ధి పనులకు ఆమోదం**

నర్సంపేట, మే 5, ప్రభాతవార్త
పురపాలక సంఘం జనరల్‌బడి అత్యవసర సమావేశం శుక్రవారం స్థానిక మున్సిపల్ చైర్మన్ గుంటి రజిని కిషన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులను ఆమోదిస్తూ కౌన్సిల్ తీర్మాణం చేసింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలో నిర్వహించనున్న 22 కమ్యూనిటీ హాల్స్‌లకు రూపాయలు 5.75 కోట్లు స్పెషల్ గ్రాంట్ నుంచి ఉపయోగించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా అంగడి వేలాన్ని సీల్ టెండర్ కొటేషన్ రేటు పరిశీలించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఔట్‌సోర్సింగ్ పద్దతిపై పనిచేస్తున్న శానిటేషన్ సిబ్బందికి ప్రభుత్వం పెంచిన రూపాయలు వెయ్యి వేతనం పెంచుటకు తీర్మాణించినట్లు తెలిపారు. అదేవిధంగా మున్సిపల్ కార్యాలయంలో వివిధ శాఖలలో ఔట్‌సోర్సింగ్ పద్దతిపై పనిచేస్తున్న 192మంది సిబ్బందికి 2023-24వ సంవత్సరానికి గాను



రూపాయలు 4,17,58,860 రూపాయలు వేతనాలు సాధారణ పద్దు నుండి చెల్లించుటకు కౌన్సిల్ ఆమోదం తెలిపిందన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి, కమీషనర్ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

### కుల సంఘాల మధ్య చిచ్చు పెట్టనున్న ఎమ్మెల్యే, కమీషనర్



నర్సంపేట, మే 5, ప్రభాతవార్త
కుల సంఘాల భవనాల నిర్మాణంపై కమీషనర్ చైర్ పర్సన్ అఖిలపక్షం, కుల సంఘాలతో బహిరంగ చర్చ నిర్వహించాలని మున్సిపాలిటి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్ అన్నారు. కుల సంఘాల భవనాల నిర్మాణం విషయంలో మున్సిపాలిటి అధికారులు, కుల సంఘాల నాయకులు, అఖిలపక్ష పార్టీల నాయకులతో బహిరంగ చర్చ ఏర్పాటు చేయాలని నర్సంపేట మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్ డిమాండ్ చేశారు. నర్సంపేట మున్సిపాలిటీలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశం సందర్భంగా బీసీ, ఓసీ, ఎస్సీ కమ్యూనిటీ భవనాలకు నిధులు కేటాయించిన విషయమై కమీషనర్, చైర్‌పర్సన్‌లను ఆయా నిధులకు సంబంధించిన జీవో కాపీలు వాటి విధి విధానాలను అందజేయాలని కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు డిమాండ్ చేస్తున్నారు. కుల సంఘాల నాయకులు అప్రమత్తంగా ఉండాలని లేదంటే మీదు ఎంతో శ్రమించి మీ పూర్వీకులు కూడబెట్టి ఆస్తులను మున్సిపాలిటీ పేరున రిజిస్ట్రేషన్ చేయాల్సి వస్తుందని తెలిపారు. అంతేకాకుండా కమ్యూనిటీ భవనాలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓసీ మైనార్టీ అంటున్నారే తప్ప గౌడ ముదిరాజు, కాపు, రజక, నాయిబ్రాహ్మణ, పద్మశాలి, మాల, మాదిగ, వెలమ, లంబాడా, కోయరెడ్డి, ఇతర కులాల పేరుతో ఎక్కడ నామ్స్ లేవని, నిర్మించే భవనాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ఓసీ పేరున మాత్రమే ఉంటాయని వాటి పరిపాలన మొత్తం మున్సిపాలిటీ అధికారుల చేతుల్లోనే ఉంటుందని ఈ భూములను మున్సిపాలిటికి దారాదత్తం చేయబోతున్నారని గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, ఎలకంటి విజయ్‌కుమార్, వినోద సాంబయ్య, పెండెం లక్ష్మిరామానంద్, ఒర్సు అంజలి, అశోక్‌కుమార్‌లు పాల్గొన్నారు.

### నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలి



ఖానాపురం, మే 5, ప్రభాతవార్త
అకాల వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవా లని అఖిల భారత రైతు కూలీ సంఘం డివిజన్ అధ్యక్షులు ఏడుకొండల వెంకన్న అన్నారు. శుక్రవారం సిపిఎంఎల్ న్యూడెమాక్రసీ, దాని అనుబంధ సంఘమైన అఖిల భారత రైతు సంఘం ఆధ్వర్యంలో ఎంఆర్వోకు మెమోరాండం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలు వడగండ్ల తో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంట నేలమట్టం కావడం జరిగిందని ఆయన ఆవేదనవ్యక్తం చేశారు. వ్యవసాయ పంటలైన వరి, మొక్కజొన్న, మిర్చి ఇతర పంటలు అకాల వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. వెంటనే ప్రభుత్వం తగిన సర్వే చేపట్టి పంట నష్టపరిహారం అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ జిల్లా నాయకులు బొమ్మెర బిక్షపతి, రైతు కూలీ సంఘం మండల నాయకులు మల్లెల శంకర్, బానోతు రమేష్, సముద్రాల సదానందం, మోకాళ్ల నర్సయ్య తదితరుల పాల్గొన్నారు.

# జిల్లాలో రోడ్డు మరమ్మతు పనులు పూర్తిచేయాలి

**ఏజెన్సీలో సెల్ టవర్స్ రిపేర్ చేయాలి**

**సిఎం కప్ టోర్నమెంట్ విజయవంతం చేయాలి**

**ములుగు జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య**



**ములుగు, మే 5, ప్రభాతవార్త :** మారుమూల ఏజెన్సీ ప్రాంతమైనందున అటవీ ప్రాంతాల్లో సెల్ టవర్స్ రిపేర్‌లో ఉంటే వాటిని త్వరగా రిపేర్ చేయాలని, జియో, ఎయిర్‌టెల్ సిగ్నల్ ఎక్కువగా ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎసీ ్ర గౌస్ ఆలంతో కలిసి శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు మంజూరై టెండర్లు పూర్తయిన పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఎస్పీ గౌస్ ఆలం మాట్లాడుతూ జిల్లాలోని మారుమూల అటవీ ప్రాంతాల్లో సిగ్నల్ లేనిచోట సెల్ టవర్స్ ఏర్పాటు చేయాలని కోరారు. మేడారం జాతర నేపథ్యంలో జాతరలో జియో, ఎయిర్‌టెల్, బిఎస్ఎన్ఎల్ సెల్ ఫోన్ సిగ్నల్స్ ఉండేలా టవర్స్ ఏర్పాటు చేయాలన్నారు. అందుకు ప్రత్యేక అధికారులు మండల తహసీల్దార్‌లు ప్రతిపాదనలు పంపించాలని కలెక్టర్ ఆదేశించారు. స ్వచ్ఛ భారత్ గ్రామీణ్‌లో భాగంగా ప్రతి మండల ప్రత్యేక అధికారులు ఆయా గ్రామాలను సందర్శించే కార్యక్రమాన్ని ఈ నెల 15 నుండి ప్రారంభించాలని అన్నారు. ప్రతి గ్రామంలో ఇరిగేషన్ వాటర్ ట్యాంకులు రిపేరు ఉన్నట్లుయితే వాటిని మరమ్మతులు చేయాలని, కొత్త ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. జిల్లాలోని మంగపేట, ఏటూరునాగారం, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం, తాడ్వాయి, ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట మండలాల్లో మంజూరైన రోడ్డు మరమ్మతులు ఈ నెల 31 వరకు పూర్తిచేయాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగాయని, వాటి నివారణకు అధికారులు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి పోలీస్ శాఖతో సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సిఎం కప్ టోర్నమెంట్ జిల్లాలోని అండర్ 17 వయస్సు గల యువ క్రీడాకారులను ఎంపిక చేసి సిఎం కప్ టోర్నమెంట్ విజయవంతం చేయాలని, అందుకు అధికారులు అంతా కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డిపిఓ వెంకయ్య, జెడ్పీ సీఈఓ ప్రసూనా రాణి, డిఆర్‌డిఓ నాగ పద్మజ, డీఎస్పీ రవిందర్, సిఐ రంజిత్ కుమార్, ఎస్సై పవన్ కుమార్, తహసీల్దార్లు, ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు వార్త

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జెడ్పి చైర్మన్



**ఏటూర్‌నాగారం, మే 5, ప్రభాతవార్త:** స్థానిక ఎంజే పంక్షన్ హాల్ నందు శుక్రవారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మమలా ్లరెడ్డి కుమారుడు చి॥ అరుణ్ రెడ్డి, చి॥ల॥సౌ శివానీ రెడ్డిల వివాహ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా నర్సంపేట శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డి, ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్, మాజి మంత్రి వర్యులు కీ॥ శే॥, అజ్మీర చందులాల్ కుమారుడు ప్రహ్లాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద నాయక్‌లు హాజరై నూతన వధూరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రైతు బంధు అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, మండల పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్, జెడ్పి కో ఆప్షన్ సభ్యురాలు వలియాబీ సలీం, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీధర్ వర్మ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, మల్లారెడ్డి, తోటి మిత్రబృంధం మరియు వివిధ మండలాల బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు డీఎస్పీని కలిసిన నాయకులు



**ములుగు, మే 5, ప్రభాతవార్త :** ఇటీవల విధుల్లో చేరిన ములుగు డీఎస్పీ రవీందర్‌ను బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు గంద్రకోట సుధీర్ యాదవ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ ములుగు జిల్లా కమిటీ సభ్యులు, పత్తిపల్లి ఎంపీటీసీతో కలిసి శు క్రవారం డీఎస్పీ కార్యాలయంలో పుష ్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గంద్రకోట సుధీర్ యాదవ్ మాట్లాడుతూ ములుగు ప్రాంతంలో ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా తమవంతుగా పోలీసులకు తగిన సహకారం అందిస్తామని అన్నారు. కాగా ములుగు డీఎస్పీ రవీందర్ స్థానికంగా ఉండే పలు విషయాలపై ఆయనను అడిగి తెలుసుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ములుగు పోలీసులు ఎల్లప్పుడు ముందుంటారని, ప్రజల కోసం పోలీసులు ఎంతో నిబద్ధతతో పనిచేస్తున్నారని డీఎస్పీ తెలిపారు.

# మే 31 లోగా ఎంఓఎంబి పాఠశాలల్లో పనులు పూర్తి చేయాలి

**పనులను ఎంఈఓ, నోడల్ ఆఫీసర్లు పర్యవేక్షించాలి**

**జూన్ 12 లోపు యూనిఫాంల స్టిచింగ్ పూర్తి చేయాలి**

**ఉచితంగా యూనిఫాంలు, టెక్ట్స్ బుక్స్, నోట్ బుక్స్ పంపిణీ**

**ఇన్స్‌పైర్ నామినేషన్స్ మే 31 నుండి జూన్ 31 లోగా నమోదు**

**కొత్త హంగులతో ప్రజాప్రతినిధులతో పాఠశాలను ప్రారంభించాలి**

**ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని, ఏఎంఓ సుదర్శన్ రెడ్డి**

**ములుగు, మే 5, ప్రభాతవార్త :** మన ఊరు మన బడి కార్యక్రమంలో ఎంపిక చేయబడిన పాఠశాలల్లో పనులను ఈ నెల 31 లోగా పూర్తి చేయాలని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి.పాణిని అన్నారు. ములుగు జిల్లా పరిది లోని ఎంఈఓలు, నోడల్ ఆఫీసర్లు, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాష్టర్లు, ప్రధానో పాధ్యాయులతో ఆయనతో పాటు జిల్లా క్వాలిటీ విద్యా కో ఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డితో కలిసి శుక్రవారం జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర ్భంగా డీఈఓ జి.పాణిని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంతా తీసుకున్న మన ఊరు మన బడి ప్రోగ్రాంను విజయ వంతం చేయడంలో ఏఈలు, ఎంఈఓలు, ఎంపిక చేయబడిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని ఆయన తెలిపారు. ఎంఓఎంబి లో పనులు ఎంత వరకు జరిగాయో వాటి వివరాలను పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లేటెస్ట్ వర్షన్ ఎంఓఎంబి ఆప్‌లో నమోదు చేయాలని అన్నారు. పాఠశాలల్లో నల్లా కనెక్షన్ ఇవ్వని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మిషన్ భగీరథ అధికారులకు గాని, స్థానిక ఎంపీడీఓలకు గాని తెలియపరచాలని తెలిపారు. వేసవి సెలవులు ఉన్నప్పటికీ ఎంఈఓలు, నోడల్ ఆఫీసర్లు, హెచ్.ఎంలు అందుబాటులో ఉండాలని అన్నారు. జిల్లా క్వాలిటి కో ఆర్డినేటర్ బద్ధం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాలలను అన్ని హంగులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ఎంపీపీ, జడ్పీటీసీ, సర్పంచులు, ఎంపీటీసీ లతో పాటు స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో పాఠశాలలను ప్రారంభించాలని సూచించారు. విద్యార్థుల యూనిఫాంలను కుట్టించి, పాఠశాలల రీ ఓపెన్ డే వరకు సిద్ధంగా ఉంచుకోవాలని తెలిపారు. విద్యార్థులకు యూనిఫాం, టెక్ట్స్ బుక్స్, నోట్ బుక్స్, వర్క్ బుక్స్ సకాలంలో అందజేయాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెంచాలని, అందుకు తగిన విధంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో సైన్ ్సలో పరిశోధన విజ్ఞానం పెంచేందుకు ఇన్స్‌పైర్ నామినేషన్‌లు మే 31 నుండి జూన్ 31 వరకు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులం రిజిస్ట్రేషన్‌లను అధిక సంఖ్యలో చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో డీసీఈబి సెక్రటరీ విజయమ్మ, కో ఆర్డినేటర్ కోర్ గొల్లపల్లి సాంబయ్య, కో ఆర్డినేట 1, ఎఎస్ఓ అర్శం రాజు, ఎంఈఓలు ములుగు, వెంకటాపూర్ మండలాల ఎంఈఓ సామల శ్రీనివాస్, ఏటూరునాగారం ఎఈఓ అనంతుల సురేందర్, గోవిందరావు పేట ఎంఈఓ సాంబయ్య, మంగపేట, కన్నాయిగూడెం మండలాల ఎంఈఓ ఎల్. రాజేశ్, వాజేడు, వెంకటాపురం మండలాల ఎంఈఓ వెంకటేశ్వర్లు, ఏఈలు, ప్రధానోపాధ్యాయులు తదితరులు

## మే 8న హైదరాబాద్‌లో విద్యార్థి నిరుద్యోగ సభ

**హాజరుకానున్న ప్రియాంక గాంధీ**

**విద్యార్థి నిరుద్యోగ సమస్యపై గళమెత్తాలి**

**తెలంగాణ ప్రదేశ్ కాంగ్రేస్ కమిటీ కార్యదర్శి అశోక్**



**ములుగు, మే 5, ప్రభాతవార్త :** హైదరాబాద్ సరూర్ నగర్‌లో మే 8న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగే విద్యార్థి నిరుద్యోగ సభకు ములుగు జిల్లా నుండి భారీగా ప్రజలు తరలివెళ్లి విజయవంతం చేయాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రేస్ కమిటీ కార్యదర్శి పైడాకుల అశోక్ పటేల్ పిలుపునిచ్చారు. కాంగ్రేస్ పార్ట్ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశాలమేరకు జిల్లా కేంద్రంలో శుక్రవారం నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ విద్యార్థి నిరుద్యోగ సభకు ప్రియాంక గాంధీ ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. 1200 మంది విద్యార్థుల ఆత్మ బలిదానాల వల్ల సిద్ధించిన తెలంగాణ రాష్ట్రాన్ని దొరల ప్రభుత్వం వచ్చి మోసగించిందని అన్నారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని, కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్యనందిస్తామని చెప్పి ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆయన విమర్శించారు. కాంగ్రేస్ ప్రభుత్వం ఫీజు రీ యింబర్స్‌మెంట్ ప్రవేశపెడితే కేసిఆర్ ప్రభుత్వం పట్టించుకోక విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని తెలిపారు. ఈ సమావేశంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్ల నారాయణ రెడ్డి, కాంగ్రేస్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి, మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, జడ్పీటీసీలు పుల్సం పుష్పలత శ్రీనివాస్, ఈసం రమ సురేష్, ఫిషర్‌మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, పీఏసీఎస్ చైర్మన్ బొక్క సత్తిరెడ్డి, వైస్ చైర్మన్ మర్రి రాజు, నాయకులు దాసరి సుధాకర్, వజ్జ సారయ్య, జాడీ వెంకటేశ్వర్లు, బొల్లు దేవేందర్, మైల జయరాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మినీ మహానాడును విజయవంతం చేయండి

**టిడిపి ములుగు జిల్లా ఇంచార్జీ ఏర్ల వెంకన్న**

**ములుగు, మే 5, ప్రభాతవార్త** ములుగు జిల్లా కేంద్రంలో ఈ నెల 9న నిర్వహించే తెలుగు దేశం పార్టీ మినీ మహానాడు కార్యక్రమానికి కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని టిడిపి ములుగు జిల్లా ఇంచార్జీ ఏర్ల వెంకటేశ్వర్లు శు క్రవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీ.శే నందమూరి తారక రామారావు 100 వ శతజయంతి సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని లాలా గార్డెన్ ఫంక్షన్ హాలులో మినీ మహానాడు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మినీ మహానాడు కార్య క్రమానికి తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, మహబాబాబాద్ పార్లమెంట్ కో ఆర్డినేటర్ కొండపల్లి రామచంద్రయ్య లతో పాటు రాష్ట్ర నాయకత్వం కూడా హాజరవుతారని ఆయన పేర్కొన్నారు.

# ఎన్నాళ్లీ నిరీక్షణా..!

## మూడేళ్లయిన గుడిసెవాసులకు అందని పట్టాలు



**నర్సంపేట, మే 5, ప్రభాతవార్త**

వారు కడు నిరుపేదలు రెక్కాడితే డొక్కాడని కూలీలు నిలువ నీడ లేక ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని మూడేళ్లుగా తల దాచుకుంటున్నారు కాని ప్రభుత్వ అధికారులు మాత్రం వారి కష్టాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న తీరును చూస్తుంటే ఎవరికైనా బాదకలుగక మానదు నర్సంపేటలో విలువైన భూములు కబ్జా చేసి దర్జాగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుంటూ కోట్లు గడించే వారికి మాత్రం అధికారులు ఎప్పటికప్పుడు వెన్నుదన్నుగా ఉంటున్నారు. కానీ కొద్దిపాటి పూరి గుడిసెలో తలదాచుకుంటున్న నిరుపేదలకు పట్టాలివ్వడానికి మాత్రం వారికి చేతకావడం లేదు. వివరాల్లోకి వెళితే నర్సంపేట మండలం నెక్కొండ రోడ్డు కాకతీయ నగర్ గ్రామ సమీపంలో 601/1 ప్రభుత్వ భూమిలో సుమారు రెండు ఎకరాల భూమిలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో భూపోరాటం చేసి 140మంది గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారు. ఇట్టి భూమి ప్రభుత్వ భూమి అయినందున నిరుపేదలకు పట్టాలివ్వడానికి ఏమాత్రం అభ్యంతరాలు లేవు. కానీ ఏళ్ల గడుస్తున్నప్పటికి గుడిసెవాసులకు అధికారులు పట్టాలు ఇవ్వకపోవడంతో గుడిసెవాసులు ఎండకు ఎండుతూ వానకు తడుస్తూ కరెంటు సైకర్యం లేక చిమ్మచీకటిలో బ్రతుకులు వెళ్లదీస్తున్నారు. నిరుపేదలను ఆదుకోవాల్సిన అధికారులు, ప్రజాప్రతినిధులు, వీరి వైపు కనీసం కన్నెత్తైనా చూడక పోవడం శోచనీయమని పలువురు భావిస్తున్నారు. పట్టణంలో ఉన్న వందల ఎకరాల ప్రభుత్వ భూమి, అసైన్డ్ భూములను రియల్ఎస్టేట్ వ్యాపారులు అక్రమ మార్గాల్లో ఆక్రమించుకుంటే వారి పేరా భూములు నమోదు చేయడం కోసం అధికారులకు అక్కడికక్కడే చేతులు వస్తాయి కాని నిరుపేదలకు సాయం చేయడానికి మాత్రం వెనుకాడుతున్నారు. నిలువ నీడ లేని ఎంతో మంది నిరుపేదలు పట్టణంలో ఏళ్ల తరబడి అద్దె భవనాల్లో నివాసం ఉంటూ ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో వీరికి కమ్యూనిస్టు పార్టీల నాయకులు అండగా ఉండి భూపోరాటాలు చేస్తూ గడిసెలు వేయిస్తున్న క్రమంలో వారికి పట్టాలు ఇచ్చి ఇళ్ల నిర్మించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని పలువురు కోరుతున్నారు. ఇప్పటికైనా స్థానిక అధికారులు జిల్లా కలెక్టర్ నిరుపేదలకు పట్టాలివ్వాలని కోరుతున్నారు.

### అధికారులను మచ్చిక చేసుకుంటున్న భూ కబ్జాదారులు



పట్టణంలో భూ కబ్జాదారులు లక్షల కొద్ది ముడుపులు ఇచ్చి అధికారులను మచ్చిక చేసుకుంటున్నారని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్ ఆరోపించారు. ఎంతో మంది డివిజన్లోని చుట్టు పక్క గ్రామాలకు చెందిన నిరుపేదలు బ్రతుకు దెరువు కోసం పట్టణానికి వలుస వచ్చి ఏళ్ల తరబడి అద్దె కొంపల్లో నివాసం ఉంటున్నారని వీరిని ఆదుకోవాలనే లక్ష్యంతో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గుడిసెలు వేస్తే కనీసం అధికారులు వారిని పట్టించుకోక పోవడం విడ్డూరమన్నారు. స్థానిక అధికారులు ప్రజాప్రతినిధులు భూకబ్జాదారులకు కొమ్ముకాస్తు పట్టణంలో విలువైన భూములను కాజేస్తున్నారని నిరుపేదలు నివాసం ఉండటానికి కనీసం 60 గజాల స్థలానికి పట్టాలు ఇవ్వాలంటే కొర్రీలు పెడుతున్నారన్నారు. ఇప్పటికైనా కాకతీయ నగర్ గుడిసెవాసులకు అధికారులు పట్టాలు ఇచ్చి ఆదుకోవాలన్నారు.

– హన్మకొండ శ్రీధర్..

# ప్రపంచ మేధావి కారల్ మర్క్స్

**మానవాళి మనుగడ ఉన్నంతకాలం. మార్క్సిజం అజేయం**

**సిపిఐ మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య**




**ప్రభాతవార్తప్రతినిధి– హన్మకొండ:**

ప్రపంచ మేధావి కారల్ మార్క్స్ అని మానవళి మనుగడ ఉన్నంత కాలం మర్క్స్ జం కొనసాగుతుందని సిపిఐ మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య అన్నారు. శుక్రవారం కారల్ మార్క్స్ 205వ జయంతి ఉత్సవాలు సిపిఐ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో బాలసముద్రం. సిపిఐ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య హాజరై మాట్లాడారు. కారల్ మార్క్సన్స శ్రమదోపిడి రహిత సమాజం కోసం, అంతరాలు లేని సమాజం రావాలని కొద్దిమంది చేతుల్లో డబ్బు ఉండి రెండు పూటలు తిండి లేని పేద జనం ఎందుకు ఉన్నారని ప్రశ్నించడం మొదలుపెట్టారని అన్నారు. ఒక రచయితగా, ఒక విలేఖరిగా, ఒక నాయకుడిగా ఐర్లాండ్లో పుట్టి తన సహచరి జన్నిని పెళ్లి చేసుకుని, అనారోగ్యం పాలవుతున్నా అనేక ఇబందులు పడుతున్నా మరొకపక్క దేశం నుండి ఇతర దేశాలకు వెళ్లగొట్టినా కమ్యూనిస్టు ప్రణాళిక దాస్ కాపిటల్ను దాదాపు 30 సంవత్సఆరల పాటు అధ్యాయనం చేస్తూ రాసి తన సహచరుడు ఎంగేజ్తో కలిసి ఈ ప్రపంచ మానవాళి తప్ప వేరే సిద్ధాంతం లేదని ప్రకటించిన మహామేధావి కారల్ మార్క్స్ అన్నారు. ఆయన ఆశయాలను సిద్ధాంతాన్ని ప్రజల్లో తీసుకపోయి పెట్టుబడిదారి వర్గానికి వ్యతిరేకంగా సామ్యవాద సిద్ధాంతాన్ని ప్రపంచ మానవాళికి అందజేయాలని అన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రెబిక్షపతి మాట్లాడుతూ ఇప్పటికి మార్స్కిజం సిద్ధాంతం, మహా గొప్పదని, వేరే సిద్ధాంతం నిత్యం మానవ మనుగడలో లేదన్నారు. ప్రపంచ మేధావులలో కారల్ మార్న్స ఒకరని బూర్జువా రాజకీయలు పెట్టుబడుదారుల చేతుల్లో కొమ్ముకాస్తున్న వారికి అండగా ఉంటున్న పెట్టుబదిదారీ వ్యవస్థ కార్పొటు వ్యవస్థ విచ్ఛిన్నమైన రోజు అనివార్యం అని తెలిపిన కాల్మార్క్స్ ఆశ సాధన కోసం కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేషన, జిల్లా నాయకులు మునిగాల బిక్షపతి, కొట్టెపాక రవి, రాసమల్ల దీన, గుంటి రాజేందర్, కుమార్, గుడికందుల శివ, రాజు, పవన్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కేటీఆర్ను కలిసిన ప్రెస్క్లబ్ కమిటీ

**ప్రభాతవార్తప్రతినిధి– హన్మకొండ:**

హనుమకొండ జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర పురపాలక, ఐటీ, ఇండ్రస్టీస్ శాఖల మంత్రి కేటిఆర్ను హనుమకొండ బిఆర్ఎస్ కార్యాలయంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్యతో కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రెస్క్లబ్ పరిధిలోని 591 మంది సభ్యులకు ఇళ్ల స్థలాలు అందించాలని కోరడంతో స్పందించిన మంత్రి కేటీఆర్ ప్రభుత్వ చీఫ్విప్,



హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్భాస్కర్ను ఇళ్ల స్థలాల విషయంలో జిల్లాకు చెందిన ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు కలిసి చర్చించి పరిష్కారం చూడాల్సిందిగా ఆదేశించారు. మంత్రిని కలిసిన వారిలో ప్రెస్క్లబ్ కోశాధికారి బోళ్ల అమర్, టియూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు గడ్డం రాజిరెడ్డి, జిల్లా అద్యక్షులు మన్కపరి సుధాకర్, ప్రధాన కార్యదర్శి సుభాష్, టిజెఎఫ్ రాష్ట్ర నేత బి.దయాసాగర్, సీనియర్ జర్నలిస్టు నేతలు చిలుముల్ల సుధాకర్, చెరుకు వేణుప్రసాద్, అరుణ్, పిన్నింటి గోపాల్, ప్రెస్క్లబ్ ఉపాధ్యక్షులు శ్యాంకుమార్, బుడిగె శ్రీను, జాయింట్ సెక్రటరీలు విష్ణువర్ధన్, సుధాకర్, ఈసీ మెంబర్లు హరీష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్లో ఇంక్యుబేషన్ సెంటర్ను ప్రారంభించిన కేటిఆర్




**ప్రభాతవార్తప్రతినిధి– హన్మకొండ:**

రాష్ట్ర పురపాలక ఐటి శాఖ మంత్రి కేటిఆర్ జిల్లా పర్యాటనలో భాగంగా హాసన్పర్తి ఎర్రగట్టు గుట్ట కిట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంక్యుబేషన్ సెంటర్ను మంత్రి కేటిఆర్ ప్రారంభించారు. అనంతరం కళాశాల విద్యార్థులతో ముఖాముఖిలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు, ప్రభుత్వం చీఫ్విప్ దాస్యం వినయ్భాస్కర్, మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టేన్ లక్ష్మీకాంత రావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్కుమార్, ఎమ్మెల్యే ఆరూరి రమేష్, వి.సతీష్కుమార్, ఎమ్మెల్సీలు, కడియం శ్రీమరి, శ్రీనివాస్రెడ్డి, కౌశిక్రెడ్డి, మేయర్ గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఆటలతో శారీరక దారుఢ్యం పెంపొందుతుంది



**దుగ్గొండి, మే 5, ప్రభాతవార్త**

ఆటలతో మానిసక ఉల్లాసం శారీరక దారుఢ్యం పెంపొందుతుందని ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయి ఆటలపై సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 15, 16, 17 గిర్నిబావి మహాత్మజ్యోతిబా పూలే గురుకుల పాఠశాలలో చీఫ్మినిస్టర్ క్యాంపు ఆటల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. యువతీ యువకులు ప్రతి ఒక్కరు ఆటల్లో పాల్గొనాలన్నారు. కబడ్డీ, కోకో, వాలిబాల్ ఆటలు జరుగుతాయన్నారు. ప్రతి ఒక్కరు ఆటల్లో పాల్గొనాలన్నారు. ఈ కార్యవక్రమంలో ఎంపిడివో కృష్ణప్రసాద్, ఎంఆర్వో సంపత్కుమార్, ఎంఇవో చదవుల సత్యనారాయణ, ఎంపివో శ్రీధర్గౌడ్, ఏపిఎం రాజ్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు రావుపద్మ అరెస్టు

**ప్రభాతవార్తప్రతినిధి– హన్మకొండ:**



బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి రావుపద్మ హౌస్ అరెస్టు ఉదయం 6గంటల నుండే రావు నివాసం వద్ద పోలీసుల మోహరింపు జిల్లా వ్యాప్తంగా వందలాది మంది బిజెపి నాయకులను, కార్యకర్తలను అరెస్టు చేసి అక్రమంగా నిర్భంధించిన పోలీసులు. రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతుందని, బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. రాష్ట్ర ఐటి పురపాలక మంత్రి కేటిఆర్ శుక్రవారం హనుమకొండ జిల్లా పర్యటన నేపథ్యంలో జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో బిజెపి నాయకులను, పోలీసులు అక్రమంగా నిర్భంధించి అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండించారు.

# పనికిరాని మట్టితో మెటల్ రోడ్డు పనులు

**పట్ట పగలు సైడ్ మట్టితో రోడ్డు నిర్మాణం**
**రాత్రి అయితే చెరువు మొరం దోచుడు**
**నాసిరకం పనులతో చేతులు దులుపుకుంటున్న కాంట్రాక్టర్**
**అధికార పార్టీ నాయకుల అండ దండలతో ఇష్ట రాజ్యం**

*మామునూర్ ప్రభాతవార్త మే 05:*

అధికార పార్టీ నాయకుల అండ దండలతో ఓ కాంట్రాక్టర్ నాణ్యత లేని కంకర రోడ్డు నిర్మాణ పనులను ఇష్ట రాజ్యంగ చేస్తూ చేతులు దులుపుకుంటున్న వైనం బొల్లికుంట గ్రామంలోని ఓ సోషల్ మీడియాలో పనులకు సంబంధించిన ఫోటోలు, వీడియో దృశ్యాలు చెక్కర్లు కొడుతున్నాయి. గ్రేటర్ వరంగల్ లోని 17వ డివిజన్ బొల్లికుంట గ్రామం నుండి జొగయ్య పల్లె గ్రామం వరకు 50 లక్షల బడ్జెట్‌తో కూడిన మెటల్ రోడ్డు పనులకు గత నెలలో శంకుస్థాపన చేసిన అనంతరం కాంట్రాక్టర్‌కు అప్పచెప్పడంతో తిరుమల తిరుపతి వెంకన్న హుండి లో భక్తులు ముడుపులు వేసి మొక్కులు తీర్చుకుంటే ఈ తిరుపతి వెంకన్న మాత్రం అధికార పార్టీ నాయకుల అండ దండలతో, వారి సపోర్ట్‌తో నాసిరకం రోడ్డు పనులు చేసి జేబులు నింపుకుంటున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన కంకర రోడ్డు పనులను పూర్తి చేయాల్సి న ఆ కాంట్రాక్టర్ లాభానికి కక్కుర్తి పడి సైడ్ మట్టిని జెసిబిలతో తోడి మట్టితోనే సగానికి పైగా రోడ్



పని పూర్తి చేస్తున్నాడు. పై పై ఉడుత భక్తి లాగ మొరం నింపి కొలతల ప్రమాణాల కు ఆనుమానం, తేడా రాకుండా లెక్కలు చూపెట్లడానికి ఎర్రకుంట చెరువులో రాత్రి పూట అక్రమంగా జెపిబిలతో లారీలతో తోడుతున్న ఆ కాంట్రాక్టర్ కు అధికార ఫార్టీ నాయకుల అండ దండాలతో అక్రమాలకు తెర లేపి నాణ్యత లేని రోడ్డు పనులకు పూను కున్నాడని అంటున్నారు. అధికార పార్టీ నాయకుల అండదండలతో ఇదంత జరుగుతుందని, వారి సపోర్ట్ లేకుంటే కాంట్రాక్టర్ సైడ్ మట్టితో ఏ ధైర్యంతో పనులు చేస్తాడని, ప్రభుత్వ అధికారులు కూడ అటు వైపు కన్నెత్తి చూడక పోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని కాంగ్రెస్, బిజెపి పార్టీ నాయకులు అరోపిస్తున్నారు. ఇప్పటికైన పనులపై విచారణ జరిపి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకో వాలని ప్రభుత్వ అధికారులను గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను కలిసిన కెనెడి రాజు

*వరగల్ ప్రభాతవార్త మే05:*



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కమార్ యాదవ్‌ను శుక్రవారం వరంగల్ నగారానికి చెందిన సీనియర్ నాయకులు కెనెడి రాజు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం రావాలంటే సమిష్టి కృషి అవసరం అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు రాష్ట్ర ప్రజలు ఒక్కసారి అవకాశం కల్పించాలని అప్పుడే రాష్ట్ర సుభిక్షం కాగలదని లేకుంటే కెసిఆర్ కుటుంబ పాలనలో అప్పుల పాలు అవుతుందని అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబం ఆస్థులు సంపాదించుకుంటే రాష్ట్ర ప్రజలు అప్పులు, ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో నిరుధ్యోగ సమష్య పెరుగుతుంటే కెసిఆర్ కుటుంబంలో ప్రతి ఒక్కరికి ఉధ్యోగాలు ఉన్నాయని బంగారు తెలంగాణను అప్పుల తెలంగాణగా మార్చాడని అన్నారు. కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి రాకుంటే తెలంగాణను కెసిఆర్ అండ్ కంపణీ జుట్టుకో లక్షతోపాటు తాకట్టు పెట్టే పరిస్థితులు ఏర్పడుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కెనెడి అభిలాష్. కార్యకర్తలు నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మేయర్ దంపతులకు శుభాకాంక్షలు తెలిపిన ఆడెపు రవీందర్

*ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:*

గ్రేడర్ వరంగల్ మహానగర పాలక మేయర్ గుండు సుధారాణి ప్రభాకర్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం వరంగల్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు స్నేహాశీలి డా.లయన్ ఆడెపు రవీందర్, వద్నాల నరేందర్ ఆధ్వర్యంలో గుండు సుధారాణి ప్రభాకర్ దంపతుల వివాహ వేడుకల్లో భాగంగా వారితో కేక్ కట్ చేయించి పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి ఆత్మీయ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కేటీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రాజనాల

*ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:*



వరంగల్ హనుమకొండ నగరాలలో శంకుస్థాపనలు, వివిధ కార్యక్రమాలలో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర ఐటి అండ్ మున్సిపల్ శాఖ మంత్రి వర్యులు కేటిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి బోకే ఇచ్చిన స్వాగతం పలికిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అభ్యాసకుల సహాయ కేంద్రాన్ని సందర్శించిన ఓపెన్ యూనివర్సిటీ అధికారులు



*ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:*

గ్రేటర్ వరంగల్ మహానగరం దేశాయిపేటలోని సీకెం కళాశాలలో అభ్యాసకుల సహాయ కేంద్రాన్ని డా.బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధికారులు డా.సమ్మయ్య, డా.ధర్మనాయక్, శుక్రవారం నాక్ అధికారులతో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో పేద విద్యార్థులకు ఓపెన్ యూనివర్సిటీ ద్వారా నాణ్యమైన చక్కటి విద్యను అందిస్తున్నామని అలాగే అభ్యాసకులు సహాయ కేంద్రానికి కావలసిన సదుపాయాలు, తదితర అంశాలపై సిబ్బందికి తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. జి.శశిధర్‌రావు, కోఆర్డినేటర్ డా.ఏ.ధర్మరెడ్డి, క్లర్క్ రాజేందర్, ఎన్సిసీ కేప్టెన్ సతీష్‌కుమార్, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.




## ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

*హసన్‌పర్తి ప్రభాతవార్త మే 05:*



తెలంగాణ రాష్ట్ర ఐటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ వరంగల్ పర్యటనలో భాగంగా మండల కాంగ్రెస్ నాయకులను అర్ధరాత్రులు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్బంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో వచ్చే మంత్రికి అంత భయం ఎందుకో ముందస్తు అరెస్టులు చూస్తుంటే అర్థం అవుతుందని అన్నారు. ఈ అరెస్టుల్లో 66వ డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, మాజీ అధ్యక్షులు ఆ రెల్లి వెంకటస్వామి, జిల్లా నాయకులు జన్ను రవీందర్, కోడెల మురళి, జిల్లా ఇస్సీ సెల్ ఉపాధ్యక్షులు మేకల రవీందర్ మైఖేల్, ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు కుక్కమూడి మల్లయ్య యూత్ నాయకులు మట్టేడ భరత్, తదితరులు ఉన్నారు.

## నేటి టీఎస్అర్ జేసీ సెట్‌కు ఏర్పాట్లు పూర్తి

*హసన్‌పర్తి ప్రభాతవార్త మే 05:*

వరంగల్ ఉమ్మడి జిల్లాలో నేడు నిర్వహించనున్న తెలంగాణ గురుకుల విద్యాలయాల సంస్థ నిర్వహించే టిఎస్ ఆర్ జేసీ సెటన 2023 ప్రవేశ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా కోఆర్డినేటర్, హసన్ పర్తి తెలంగాణ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ బాలరాజు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 27 పరీక్షా కేంద్రాల్లో ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకున్న 6449 మంది విద్యార్థులు పరీక్ష రాసేందుకు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. పరీక్ష కేంద్రం నెంబరు 121, 24 గవర్న మెంట్ హై స్కూల్ హనుమకొండ కు కేటాయించిన అభ్యర్థులు గమనించాలని అన్నారు. పరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు సంబంధిత వెబ్ సైట్ ద్యారా తమ హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకొని తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాలకు అరగంట ముందుగా చేరుకొని పరీక్షకు కావాలని కోరారు. పరీక్ష లోకి ఎటువంటి మొబైల్ ఫోన్, ఎలక్ట్రానిక్ డివైస్ మొదలైన వాటిని అనుమతి లేదన్నారు.

## శ్రీ పోతన గోశాల ఆధ్వర్యంలో దూడలు పంపిణీ

*వేలేరు ప్రభాతవార్త మే 05:*

వేలేరు మండలంలోని కమ్మరిపేట గ్రామంలో శ్రీ పోతన గోశాల ఆధ్వర్యంలో దూడలు పంపిణీ శుక్రవారం జరిగింది. తెలంగాణ గోశాల ఫెడరుషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ చేతుల మీదుగా లేగ దూడలు పంపిణీ కార్యక్రమం జరిగింది. పంపిణీని ఉద్దేశించి కొమ్రం భీమ్ జిల్లా గౌరక్ష సమితి అధ్యక్షులు, ఆఫీసు సూరింటెండెంట్ దుర్గం రోజా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహేష్ అగర్వాల్ గారు అనేక చోట్ల పశువులను కాపాడుటకు కాపాడుటకు శ్రద్ద చూపిస్తున్న విధానాన్ని బట్టి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఏ సంపత్, సంపత్, రవి, రమేష్, పోమల, గోశాల అధ్యక్షుడు దేవేందర్ నాయక్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# జనగామ వార్త

## కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన జడ్పీచైర్మన్



**చిల్పూర్, మే5 ప్రభాతవార్త :**
చిల్పూర్ మండలంలోని రాజవరం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండవ విడత కంటివెలుగు కార్యక్రమానికి శుక్రవారం ముఖ్య అతిథిగా జడ్పీచైర్మన్ సంపత్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ మారెపల్లి తిరుమల కృష్ణమోహన్‌రెడ్డి, ఎంపీటీసీ మారెపల్లి లలితాదేవి శ్యాంకుమార్‌రెడ్డి, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీవో మధుసూదన్, మల్కాపూర్ పీహెచ్‌సీ డాక్టర్ రాజమౌళి, ఇతర నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దేవాలయానికి నిధుల మంజూరు



**పాలకుర్తి, మే5 ప్రభాతవార్త :**
పాలకుర్తిలో పాటిమీది ఆంజనేయస్వామి గుడి నిర్మాణానికి కావాల్సినన్ని నిధులు మంజూరు చేస్తానే వెంటనే అంచనాలు సిద్ధం చేయాలని త్వరలో గుడి నిర్మాణం పూర్తి చేసుకుని ఇప్పుడు నిర్వహిస్తున్న హనుమాన్ ఉత్సవాలు మరింత ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సూచించారు. దేవుడుకి అందరు సమానమేనని, ఐతే కొందరు దేవుడు పేరుతో రాజకీయాలు చేస్తున్నారని అలాంటి వారిని ఇలాంటి ఉత్సవాలకు దూరంగా పెట్టాలని చెప్పారు. దేవుడికి చేసే ప్రతీ మంచి పని మనకు, మన పిల్లలకు ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా దేవాలయం నుంచి ప్రధాన రహదారి వరకు మంత్రి శోభాయాత్రలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో సామూహిక కుంకుమార్చన



**జనగామ టౌన్, మే5 ప్రభాతవార్త :**
జనగామ పట్టణంలోని ధర్మశాల వీధిలో నూతనంగా నిర్మించిన శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో వైశాఖ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం అర్చకులు వారణాసి పవన్‌శర్మ, ఎల్లంబట్ల ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకం కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ హరిశ్చంద్ర గుప్తా, తడకమల్ల నరసింహారావు, ఎర్రం ప్రసాద్, వాసవి సేవాసమితి మహిళ సభ్యులు, వైశ్యరత్నాలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీచేసిన కలెక్టర్



**పాలకుర్తి, మే5 ప్రభాతవార్త :**
జనగామ జిల్లా పాలకుర్తి మండలం తొర్రూరు గ్రామంలో నిర్వహించబడుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య శుక్రవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు ప్రతి గింజ కొనుగోలు చేస్తామని, రైతులు ధైర్యంగా ఉండాలన్నారు. శుక్రవారం నుంచి జిల్లాలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని, రైతులు వినియోగించుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో అన్ని వసతులు కల్పించామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు చేయుటకు అనునిత్యం సమీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేసిన ధాన్యాన్ని రవాణా చేయుచున్నామన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, జడ్పీ సీఈవో వసంత, డీసీఎస్ రోజారాణి, డీఏవో వినోద్‌కుమార్, డీసీఓ కిరణ్‌కుమార్, డీఎం సంధ్యారాణి సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం



**రఘునాథపల్లి, మే5 ప్రభాతవార్త :**
గ్రామదేవతలైన శ్రీవిజయదుర్గా మాత, ఎల్లమ్మ, పోచమ్మ, ముత్యాలమ్మ, మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం నాల్గవరోజు సందర్భంగా ప్రారంభమైన పూజా కార్యక్రమాల్లో భాగంగా మండలకేంద్రంలోని దుర్గా మాత ఆలయం వద్ద వేదపండితులైన గ్రామ పురోహితులు చొల్లేటి వెంకటరమణశర్మ, చొల్లేటి సంతోష్‌శర్మ, పిండిప్రోలు శ్రీనివాస్ ఆచార్యత్వంలో కూచి వెంకటసాయి ప్రసాద్‌శర్మ, అనంతసాగర్ సరస్వతి దేవి దేవాలయ ప్రధాని పూజారి విద్యాధర శర్మ, చంద్రశేఖర శర్మ వేదమంత్రోచ్చారణల మధ్య ఉదయం పూజ ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో స్థాపిత దేవతా పూజలు, నేత్రోన్మిలనం, కళాన్యాస హోమాలు, దేవతామూర్తులకు గర్తన్యాసం, దేవత యంత్ర ప్రతిష్ఠ, దేవత ప్రతిష్ఠ, ప్రాణప్రతిష్ఠ, కళాన్యాస, దృష్టికుంభం, దిక్పాలక బలి, జయాధిహోమం, పూర్ణాహుతి, కలశోద్వాసనం, మహదాశీర్వచనం, శాంతికళ్యాణం లాంటి పూజలు కార్యక్రమాలు నిర్వహించగా పూజలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, స్థానిక సర్పంచ్ పోకల శివకుమాం-లావణ్య దంపతులు పాల్గొన్నారు. గ్రామదేవతలకు జరిగే ఈ పూజా కార్యక్రమంలో గ్రమంలోని మహిళలు అత్యంత భక్తిశ్రద్దలతో దుర్గా మాత ఆలయం వద్దకు చేరుకుని పూలు, పండ్లు తీసుకవచ్చి అమ్మవార్లకు సమర్పించడం జరిగింది. అనంతరం నిర్వాహకులు అన్నదానం నిర్వహించగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ ఘన్‌పూర్ ఇన్‌చార్జి మాజీ ఎంపీపీ ఎర్రోళ్ల కుమార్‌గౌడ్, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్, కంచనపల్లి ప్యాక్స్ చైర్మన్ చీమలపాటి రవీందర్, పార్టీ మండల సమన్వయ కోఆర్డినేటర్ నామాల బుచ్చయ్య, యూత్ అధ్యక్షుడు దుబ్బాక హరీష్‌గౌడ్, ఉత్సవ కమిటీ నిర్వాహకులు జిల్లా జడ్పీటీసీల ఫోరం అధ్యక్షుడు బొల్లం మణికంఠ, పోరెడ్డి రాఘవరెడ్డి, దుబ్బాక నాగేష్, శ్రీహరి, చీమలపాటి శ్రీనివాస్, మర్కాల వెంకట్‌రెడ్డి, శత్రాశి రాములు, కల్పగూరి ప్రభాకర్, వెంకటయ్య, మాజీ సర్పంచ్ చీమలపాటి మల్లయ్య, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కూరెల్లి ఉపేందర్, దుర్గామాత ఆలయ పూజారి మొగిలి, ఆంజనేయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాలను నివారిద్దాం..



**స్టేషన్‌ఘన్‌పూర్, మే5 ప్రభాతవార్త :**
స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని 33/11కేవీ విద్యుత్ ఉపకేంద్రంలో విద్యుత్ భద్రత వారోత్సవాల సందర్భంగా శుక్రవారం ఏడీఈ జి.సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా టీఎస్ ఎన్‌పీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ సదర్‌లాల్ హాజరై మాట్లాడారు. విద్యుత్‌ప్రమాదాలు జరగకుండా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచనలు ఇచ్చారు. రైతులు తమ వ్యవసాయ పంపుసెట్లను వినియోగిస్తున్నప్పుడు కరెంటు మోటార్లు కానీ పైపులు కానీ ఫుట్‌వాల్వులను కానీ ఏమరుపాటుతో తాకకూడదని సూచించారు. వర్షాలు కురిసినప్పుడు విద్యుత్ స్తంభాలను, తెగిపడిన తీగలను, స్టార్టర్లను, మోటార్లను తాకరాదన్నారు. వేలాడుతున్న విద్యుత్ తీగల గురించి లైన్లకు తీగలు తాకి మంటలు లేస్తే అధికారులకు సమాచారం అందించాలన్నారు. విద్యుత్ సిబ్బంది ప్రమేయం లేకుండా విద్యుత్ నియంత్రికల వద్ద అనధికార వ్యక్తులు ఫ్యూజులు మార్చడం కాని కాలిన తీగలను సరిచేయడం కానీ చేయకూడదన్నారు. ఇంటి ఆవరణలో ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్‌కు దగ్గరలో జీఈ వైరును దండెముగా కట్టి తడిబట్టలను ఆరవేయడం ప్రమాదకరం అని తెలిపారు. విద్యుతన సరఫరాలో ఎలాంటి లోటుపాట్లు ఉన్నా టోల్‌ఫ్రీ నంబర్ 18004250028 హెల్ప్‌లైన్ నంబర్ 1912కు ఫోన్‌చేస్తే సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈసందర్భంగా విద్యుత్‌ప్రమాదాలుజరిగి అపస్మారక స్థితిలో ఉన్న వారిని తక్షణమే సీపీఆర్ విధానం ద్వారా ప్రత్యామ్నాయ చికిత్స అందించి ఊపిరి అందించే విధానాన్ని చేసి చూపించారు. కార్యక్రమంలో డీఈఈ మాలోతు హుస్సేన్‌నాయక్, ఏఈలు చంద్రమోహన్, రమేష్, విజయ్‌కుమార్, విశ్వసాహితి సబ్ ఇంజనీర్లు సాధన, వరుణ్, రాంబాబు, వినీత్, లైన్ ఇన్‌స్పెక్టర్ నీల ఐలేష్, రాజేందర్, ఆనంద్, యాదగిరి, లైన్‌మెన్‌లు పెద్దిరెడినడ, కాల్‌రాం, శ్రీధర్, లక్‌పతి, అన్వర్‌పాషా, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి గుడి నిర్మాణానికి భూమిపూజ



**స్టేషన్‌ఘన్‌పూర్, మే5 ప్రభాతవార్త :**
స్టేషన్‌ఘన్‌పూర్ మండలం మీదికొండ గ్రామంలో శ్రీ ముదిరాజ్‌పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి స్థానిక సర్పంచ్ నాగరబోయిన మణెమ్మ, యాదగిరి భూమిపూజ చేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ ముదిరాజుల కులదైవం పెద్దమ్మ తల్లి గుడినిర్మాణానికి భూమిపూజ చేయడం తనకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. గుడి నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయడానికి అందరు సహకారం అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచన పొన్నం రంజిత్‌కుమార్, డాక్టర్ కల్నల్ భిక్షపతి ముదిరాజ్, వరంగల్ ఉమ్మడి జిల్లా మత్స్యపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు బుస్స మల్లేశం, ఉమ్మడి జిల్లా డైరెక్టర్ నీలరాజు, తెలంగాణ ముదిరాజ్ మహాసభ జనగాం జిల్లా అధ్యక్షులు నీల గట్టయ్య, జిల్లాప్రధాన కార్యదర్శి కట్ల సదానందం, బీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గొడుగు సంజీవ, సొసైటీ అధ్యక్షుడు మల్లబోయిన వెంకటయ్య, కాగితాల రాజు, శాతరబోయిన శ్రీను, గొడుగు రాజయ్య, వెంకటయ్య, రొయ్యల దోమయ్య, రవి, శాగ వెంకటయ్య, కిష్టయ్య, గొడుగు రమేష్ పాల్గొన్నారు.

# నర్సరీలను ఆకస్మిక తనిఖీచేసిన కలెక్టర్

**లింగాలఘణపురం, మే5 ప్రభాతవార్త :** లింగాలఘణపురం మండలం కిష్టాజిగూడెం, కుందారం గ్రామాలలో నర్సరీలను, పల్లెప్రకృతివనాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నర్సరీలో డిమాండ్‌కు అనుగుణంగా ఉన్న మొక్కలను సిద్ధం చేయాలని నర్సరీల యొక్క మెయింటనెన్స్ క్రమం తప్పకుండా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్వహించబడే పనులలో కూలీల సంఖ్య పెంచి లేబర్ టర్నోవర్ నమోదు చేయాలని అన్నారు. గ్రామస్థాయిలో నిర్వహించబడే అన్ని అభివృద్ధి కార్యక్రమాలను గ్రామ కార్యదర్శులు క్రమం తప్పకుండా తనిఖీలు చేసి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ పర్యవేక్షణ కోసం ప్రత్యేక అధికారులను నియమించి ప్రతిరోజు సజావుగా ధాన్యాన్ని కొనుగోలు చేయుటకు ప్రత్యేక అధికారులు పనిచేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, జడ్పీ సీఈవో వసంత, డీసీఎస్



రోజారాణి, డీపీవో వినోద్‌కుమార్, డీసీఓ కిరణ్‌కుమార్, డీఎం సంధ్యారాణి సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# 8న జరిగే నిరుద్యోగ జంగ్‌సైరన్‌ను విజయవంతం చేయాలి

**- పీసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరిప్రతాప్‌రెడ్డి**




**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం జనగామ జిల్లాకేంద్రంలో కొమ్మూరి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పీసీసీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత్‌జోడో కార్యక్రమానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థి, నిరుద్యోగ వ్యతిరేక విధానాలపై పేపర్‌లీకేజీలకు నిరసనగా నిరుద్యోగ జంగ్‌సైరన్ సభను సరూర్ నగర్‌గ్రౌండ్‌లో ఈనెల 8న నిర్వహిస్తున్న సందర్భంగా భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా ప్రియాంక గాంధీ తరుణంలో జనగామలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసి ప్రతీ గ్రామం నుంచి భారీగా జనసమీకరణ చేసి విజయవంతం చేయాలని కోరారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పించలేని విధంగా ఉద్యోగులు ఇవ్వకపోతే నిరుద్యోగులకు భృతి ఇస్తామంటూ 2018ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చారని, వారు చెప్పిన ప్రకారం ఈ 51నెలలకు గాను ఒక్కో నిరుద్యోగికి రూ.1.60లక్షల నిరుద్యోగ భృతి ఈ ప్రభుత్వం బాకీ ఉందని, రాష్ట్రంలోని 30లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తొమ్మిదేళ్ల పాలనలో ఉద్యోగాలు ఎందుకు భర్తీ చేయలేదని ప్రశ్నించారు. అందుకే ఈనెల 8న జరిగే నిరుద్యోగ జంగ్ సైరన్ సభకు వేలాదిమంది తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ ఆర్గనైజరన సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ దూడల సిద్దయ్యగౌడ్, ఆలేటి సిద్దిరాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగాల నర్సిరెడినడ, జాయ మల్లేశం, బోరెల్లి సిద్దులు, యూత్‌కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, లింగాల రాజేందర్‌రెడ్డి, పిడుగు సుదర్శన్, తమ్మడపల్లి గ్రామనాయకులు మూల రాజిరెడ్డి, పసరమడ్ల గ్రామశాఖ అధ్యక్షుడు దేవులపల్లి నారాయణ, సుదగాని కృష్ణ, కామిడి జీవన్‌రెడ్డి, రాగుల శ్రీనివాస్‌రెడ్డి, మనోహర్, చల్లా నర్సింహారెడ్డి, వేలాద్రి, అంజిరెడ్డి, సూర్ణ శ్రీకాంత్, జంగిని రవి పాల్గొన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల వంటావార్పు



**పాలకుర్తి, మే5 ప్రభాతవార్త :** మండలంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో జరుగుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మె శుక్రవారం ఎనిమిద వరోజుకు చేరుకుంది. ఈసందర్భంగా వారు వంటావార్పు కార్యక్రమం చేపట్టి వినూత్నంగా నిరసన తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు యుగంధర్, ప్రధాన కార్యదర్శి మహేష్, రమ్య, విద్యాసాగర్, వెంకటేశ్, శిరీష, శ్రీకాంత్, మహేందర్, సంతోష్, సతీష్, కిషోర్, మోహన్, సారయ్య, రాజు, ప్రియాంక, అనూష, పరశురాములు, గణేష్, సాంబరాజు, లింగయ్య, కవిత, సంగీత, రమేష్, యూసఫ్, పాషా, విజయ్, చంద్రశేఖర్ పాల్గొన్నారు

## కొనసాగుతున్న పంచాయతీ కార్యదర్శుల దీక్షలు



**నర్సంపేట, మే 5, ప్రభాతవార్త**

సమస్యల సాధన కోసం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఆరు మండలాలకు చెందిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన దీక్షలు శుక్రవారం నాటికి ఏడవ రోజుకు చేరుకున్నాయి. నేటి దీక్షలకు నల్లబెల్లి సీనియర్ పంచాయతీ కార్యదర్శులు సంఘీభావం తెలిపి మాట్లాడుతూ ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చిన హామిల మేరకు వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. దీక్షలకు సీనియర్ పంచాయతీ కార్యదర్శుల సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. .

# పాలకుర్తి వార్త

## ఉప్పల శ్రీనివాస్‌గుప్తాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జనగామ ఆర్యవైశ్యసంఘం



**జనగామ టౌన్, మే5 ప్రభాతవార్త :** తెలంగాణ టూరిజం మాజీ చైర్మన్ ఇంటర్నేషనల్ వైశ్యఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా జన్మదినం సందర్భంగా శుక్రవారం ఆయనను మర్యాదపూర్వకంగా జనగామ ఆర్యవైశ్యసంఘం నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియచేసినట్లు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఐవీఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షులు బిజ్జాల నవీన్‌కుమార్ గుప్తా, ఆర్యవైశ్య సంఘం జనగామ జిల్లా కోశాధికారి జైన రమేష్, వాసవిక్లబ్ జోన్‌చైర్మన్ గందె వేణు, ఐవీఎఫ్ జిల్లా నాయకులు మంచన హరీస్, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు తాడూరు సంతోష్‌రాజ్, జిల్లా కార్యదర్శి శర్విరాల ఉపేందర్, గొడిశాల శివరామకృష్ణ తదితరులు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**స్టేషన్‌ఘన్‌పూర్, మే5 ప్రభాతవార్త :** మండలంలోని ఇప్పగూడెం గ్రామ ఉన్నత పాఠశాలలో 1985-86ఎస్ఎస్‌సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి పూర్వ విద్యార్థి ప్రతినిధి నిమ్మ భగవాన్‌రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా మంగు జీవన్ పాల్గొని పూర్వ ప్రధానోపాధ్యాయులు, సాంఘిక శాస్త్ర బోధకులు వెంకటస్వామి, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.రఘు జి, పీఈటీ గిరెడ్డి ప్రమోద్‌రెడ్డి విశిష్ట అతిథులుగా హాజరయ్యారు. 37సంవత్సరాల తరువాత బాల్యమిత్రులందరు ఒకేచోట చేరి వారి గత స్మృతులను ఉపాధ్యాయులు, మిత్రులతో వారికి ఉన్నటువంటి అనుబంధాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అతిథులను ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథి జీవన్ మానవ బంధాల గురించి, విలువల గురించి ఉపన్యసించారు. అనంతరం ముఖ్య అతిథులచే పూర్వ విద్యార్థులు మెమెంటోలను అందుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాంబాబు, ఆదిరెడ్డి, రవి, పార్వతి, శైలజ, జైహింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టిఎస్‌టిసి మాజీ చైర్మన్ శ్రీనివాస్ గుప్తా

**ములుగు, మే 5, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పోరేషన్ మాజీ చైర్మన్, ఐవిఎఫ్ అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా పుట్టిన రోజు సందర్భంగా ములుగు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో శుక్రవారం దిల్‌షుక్ నగర్‌లోని సాయి బాబా ఆలయంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన శ్రీనివాస్ గుప్తాను పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ములుగు బిఆర్ఎస్ మండల అధ క్షులు బాదం ప్రవీణ్, యువజన విభాగం ములుగు నియోజకవర్గ ఇంచార్జీ కోగిల మహేష్, మలుగు మండల యువజన విభాగం అధ్యక్షులు బైకాని సాగర్ పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

# బహిరంగ సభను విజయవంతం చేయాలి

*భూపాలపల్లి, మే05, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి పట్టణంలో ఈనెల 07న జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి బందు సాయిలు కోరారు. మేడే వారోత్సవాలను పురస్కరించుకొని ఈనెల 7వ తారీఖున బహిరంగ సభ నిర్వహిస్తున్నందున పట్టణంలోని శ్రామిక భవనంలో ప్రచార ఆటో జాతను జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా బందు సాయిలు మాట్లాడుతూ మేడే ఉత్సవాలు 1 నుండి 7వ తారీఖు వరకు ఘనంగా నిర్వహించటం జరుగుతుందని, ఇందులో భాగంగా 7 ఆదివారం ఉదయం 10 గంటలకు బస్ డిపో పక్కన గల మినీ స్టేడియంలో బహిరంగ సభ నిర్వహించటం జరుగుతుందన్నారు. భూపాలపల్లి జిల్లా



కేంద్రంలో ఆటో జాత ఇంటింటికి ప్రచారం చేయటంతో పాటు విరాళాలు సేకరించటం జరుగుతుందని అన్నారు. దాతలు ఆర్థికంగా సహకరించి బహిరంగ సభను విజయవంతం చేసేందుకు సహకరించాలని కోరారు. ఈ బహిరంగ సభకు రాష్ట్ర నాయకులు నాగయ్య, వెంకటేష్ ముఖ్య అతిథిగా హాజరు అవుతారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెలిశెట్టి రాజయ్య, గుర్రం దేవేందర్, శ్రీకాంత్, శ్రీధర్, శ్రావన్, వెంకటేష్, మహేందర్, రవికుమార్, లక్ష్మి, రవి, కోమల, సుజాత, సుశీల తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

*భూపాలపల్లి, మే05, ప్రభాతవార్త*

రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల వలన నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డీటీఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి రమణారెడ్డి, ఏ తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంట నష్టం జరిగిన ప్రాంతాలను సర్వే చేసి ప్రతిపాదనలు పోయినప్పటికి, ఇప్పటికి రైతులకు నష్టపరిహారం రాలేదని పేర్కొన్నారు. రాష్ట్రంలో 2020 నుండి పంటల భీమా పథకం అమలు కాకపోవటంతో రైతులకు నష్టపరిహారం అందడం లేదని, వెంటనే పంటల భీమాను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. పొలాల నుండి ధాన్య సేకరణ జరుగుతున్న ప్రస్తుత తరుణంలో కొనుగోలు కేంద్రాలు పెంచి తడచిన ధాన్యంను కూడా సేకరించాలని కోరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా అంతా లోతట్టు ప్రాంతమైనందున అదే విధంగా వ్యవసాయ సౌకర్యాలు అంతంత మాత్రంగానే ఉన్న జిల్లా అయినందున ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. రాష్ట్రంలో అకాల వర్షాలతో మూడేళ్లలో దాదాపు 56 వేల కోట్ల పంట నష్టం జరిగిందని, ఇలాంటి నష్టాల నుండి గుణపాఠాలు నేర్చుకొని రైతులకు ప్రత్యామ్నాయం చూపాలని కోరారు.

## గొర్లవీడులో ఎంఎల్ఏ జన్మదిన వేడుకలు

*భూపాలపల్లిరూరల్, మే05, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి జన్మదినంను పురస్కరించుకొని మండలంలోని గొర్లవీడు గ్రామంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో కేక్ కట్ చేసారు. ఎంపిపి మందల లావణ్య విద్యాసాగర్‌రెడ్డి, మండల పార్టీ మాజీ అద్యక్షుడు మందల రవీందర్‌రెడ్డి, సర్పంచ్ తాటికంటి శంకర్, నాయకులు బండి శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి బొనగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహన

*రాయపర్తి, మే 5, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో శుక్రవారం ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహన సదస్సు కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామ్‌చరణ్ ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ సతీష్, ఉద్యానవన శాఖ అధికారి బి. సుష్మిత, పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు వస్తాయని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి సభ్యులు సుదర్శన్‌రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ శివరాజ్, ఏఈవో రాజేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాయపర్తిలో కాంగ్రెస్ నాయకుల అరెస్టు

*రాయపర్తి, మే 5, ప్రభాతవార్త*

హనుమకొండ వరంగల్ ప్రాంతంలో కేటీఆర్ పర్యటన సందర్భంగా రాయపర్తి మండలంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులను ముందస్తు అరెస్టు చేయడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు మాచర్ల ప్రభాకర్, మండల యూత్ అధ్యక్షులు ఎండి మహ్మద్ మండల సీనియర్ నాయకులు కోతి వీరన్న గ్రామ శాఖ అధ్యక్షులు మచ్చ రమేష్‌నాయక్, గారే బిక్షపతిను అరెస్టు చేశారు.

## ఎంఎస్‌పి ఆద్వర్యంలో నిరాహార దీక్షలు

*భూపాలపల్లి, మే05, ప్రభాతవార్త*

దళిత బందులో అవినీతికి పాల్పడిన ఎంఎల్ఎల చిట్టాను బహిరంగ పరచాలని డిమాండ్ చేస్తూ ఎంఎస్‌పి ఆద్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం నిరాహార దీక్షలు చేపట్టారు. మొదటి రోజు దీక్షలను ఎంఎస్‌పి జిల్లా ఇంచార్జ్ అంబాల చంద్రమౌళి దీక్షల్లో కూర్చున్న వారికి దండలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ దళిత బందు పథకంలో లబ్ధిదారుల నుంచి 2 నుంచి 3 లక్షలను తీసుకున్న ఎంఎల్ఎల చిట్టాను సీఎం కేసిఆర్ తెలంగాణ ప్రజల ముందు బహిరంగ పరచాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో అవినీతిలేని పాలనను అందిస్తామని, కన్న కొడుకు తప్పు చేసినా సహించేది లేదని మాట్లాడిన సీఎం కేసిఆర్ బిఆర్ఎస్ ఎంఎల్ఎలు దళితుల దగ్గరి నుండి లక్షలాది రూపాయలు వసూలు చేసినా ఎందుకు చర్యలు తీసుకోవటం లేదని ప్రశ్నించారు. ఈకార్యక్రమంలో గట్ల రాజన్న, బట్టు విజయ్‌కుమార్, నోముల శ్రీనివాస్, గాజుల బిక్షపతి, అంతడుపుల సురేష్, దోర్నాల రాజేందర్, వైనాల శోభన్‌బాబు, మంద తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

*భూపాలపల్లి, మే05, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుకలను బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయంలో ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డికి పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్, మండల అద్యక్షుడు పిన్‌రెడ్డి రాజిరెడ్డి ఆద్వర్యంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కౌన్సిలర్‌లు 100 పడకల ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జడ్పీ వైస్ చైర్ పర్సన్ కళ్లెపు శోభా రఘుపతిరావు, కౌన్సిలర్‌లు ధార పూలమ్మ, మేకల రజిత, ముంజాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాధవశాత్తు మహిళకు గాయాలు

*పర్వతగిరి, మే 5, ప్రభాతవార్త*



ప్రమాధవశాత్తు ఓ ప్రయాణికురాలైన మహిళ గాయపడిన సంఘటన మండలంలోని అన్నారం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకుంది. వరంగల్ జిల్లా సంగెం మండలం ఆశాలపెల్లికి చెందిన దొంగల చంద్రమ్మ అన్నారం బాబా దర్శనానికి వచ్చి తిరిగి ఇంటికి వెళ్లేందుకు బస్సు కోసం వేచి ఉంటుంది. ఈ క్రమంలో గుర్తూరు నుండి వరంగల్ వెళ్లే బస్సు ఎక్కడంతో బస్సు ఆశల వెల్లికి వెళ్లదని చెప్పడంతో కిందికి దిగే క్రమంలో ప్రమాదం చోటుచేసుకుంది. దీంతో ఆమె ఎడమ కాలు పాదం గాయం కావడంతో రక్తస్రావం అవుతుందని చికిత్స నిమిత్తం వరంగల్ ఆసుపత్రికి తరళించారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*వేలేరు ప్రభాతవార్త మే 05:*



మల్లికుదుర్లలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ గోదల రాజిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కంటి చూపు సమస్యలకు తక్షణ పరిష్కారం లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోవింద సురేష్, ఎంపిటిసి బాల్య వెంకటేశ్వర్లు, ప్రోగ్రామ్ ఆఫీసర్ సురేఫ్, ఏఎన్ఎం లత, ఆశాలు పద్మ, రజిత, కార్యదర్శి వెంకటేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ వాడకం జాగ్రత్లపై అవగాహన సదస్సు

*ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:*

విద్యుత్ భద్రతా వారోత్సవాల సందర్భంగా శుక్రవారం గ్రేటర్ మహానగరం 22వ డివిజన్‌లో స్థానికులకు, విద్యుత్ వాడకంపై అలాగే రాభోయే వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి పాల్గొని విద్యుత్ శాఖ అధికారులు సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరుగుతూ స్థానిక ప్రజలకు జాగ్రత్తలను సూచించే గోడ పత్రికలను చూపించి వారికి అవగాహన కల్పించడం జరిగింది. ఈ అవగాహన సదస్సులో వరంగల్ టౌన్ డివిజన్ డీఈ, సబ్ డివిజన్ ఇంజనీర్, ములుగు రోడ్డు, పోచమ్మ మైదాన్, సెక్షన్ ఏడీఇ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ కిరణ్‌కుమార్, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మారని మున్సిపాలిటీ తీరు



## - ప్రజలు ఎన్నిసార్లు చెప్పినా ఫలితం శూన్యం



మహబూబాబాద్, మే5, ప్రభాతవార్త

గత కొన్నిరోజుల క్రితం పట్టణంలోని బుక్కబజార్‌లో ఉన్న మురికి కాలువతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మున్సిపాలిటీ దృష్టికి తీసుకెళ్లని ఫలితంలేకుండా అవుతుంది. ఎన్ని సార్లు చెప్పిన అధికారులు మారని ప్రజలు ఆరోపిస్తున్నారు. నిత్యం ప్రజలు మురికి కాలువ దుర్వాసనతో నానా అవస్థలు పడుతూ అనేక రోగాలబారిన పడుతున్నామన్నారు. రైల్వేస్టేషన్‌కు ఎదురుగా ఉన్న కాలువలో ఇటీవల మున్సిపల్ సిబ్బంది వచ్చి తూతూ మంత్రంగా పనులు చేసి అవి పూర్తిచేయకుండానే వెళ్లిపోయారని ప్రజలు అంటున్నారు. కాలువనిండా పేరుకపోయిన చెత్తచెదారంతో దోమలు విపరీతంగా పెరిగిపోయి ఇళ్లలోకి వస్తున్నాయని తద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని అంటున్నారు. అదేవిధంగా బుక్కబజార్‌లో కూడా కాలువల పరిస్థితి ఇదేతీరు. ఇళ్లపక్కన ఉన్న ఖాళీ స్థలాల్లో చెత్తచెదారం పేరుకపోయి కుళ్లిపోయిన వాసనతో వ్యాపారస్థులు, ప్రయాణికులు, వినియోగదారులు దుర్వాసన భరించలేకపోతున్నామన్నారు. మున్సిపాలిటి శానిటైజర్ ఇన్‌స్పెక్టర్‌కు ఎన్నిసార్లు ఫోన్‌లు చేసినా కనీసం ఫోన్‌కూడా ఎత్తకపోవడం శోచనీయం అన్నారు. ప్రజలకు జవాబుదారిగా ఉండాల్సిన అధికారులే ఇలా ఫోన్‌లు ఎత్తకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటని వారు ప్రశ్నిస్తున్నారు. దాదాపు మూడు నెలలు కావోస్తున్నా ఒక్కసారి కూడా శానిటైజింగ్ చేయలేదని, కనీసం బ్లీచింగ్‌ఫౌడర్ కూడా చల్లలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. గత కొన్ని నెలల నుండి కాలువల్లో పేరుకపోయిన చెత్తను కూడా శుభ్రం చేయడంలేదని ఇటీవల కురిసన వార్షానికి కాలువలు చెత్తతో పేరుకపోయి నీరు బయటకు వెళ్లకుండా పై నుండి రోడ్డుపైకి వస్తున్నాయని దీంతో కాలినడకన వెళ్లేవారికి కూడా చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందని ఇంతా జరుగుతున్నా మున్సిపల్ అధికారులు నిమ్మకునిరెత్తనట్లు వ్యవహరించడం ఏంటని ప్రజలు ధ్వజమెత్తుతున్నారు. ఒకవైపు రాష్ట్రప్రభుత్వం మున్సిపాలిటికి వేలకోట్లు కేటాయించి అభివృద్ధి పథంలో తీసుకెళ్తుంటే క్రిందిస్థాయి అధికారులు మాత్రం అదెమిపట్టనట్టు వ్యవహరిస్తున్నారన్నారు. అభివృద్ధి నిధులను పక్కదారి పట్టిస్తున్నారనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఒక్క బుక్కబజార్ కాకుండా పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఇదే తతంగం ఉందని వారు ఆరోపిస్తున్నారు. మున్సిపల్ శానిటైజర్ ఇన్‌స్పెక్టర్ రాజకీయ నాయకుల బజార్‌లో, అధికారుల బజార్‌లో మాత్రమే శుభ్రం చేయిస్తూ సామాన్యుల వీదిలో కనీసం పట్టించుకున్న పాపనపోలేదని వారు విమర్శిస్తున్నారు. దీనంతటికి కారణం అధికారులే అని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఏదిఏమైనా ఇప్పటికైనా మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తారో లేదో వేచి చూడాల్సిందే.

------

# వినియోగదారులే దేవుళ్ళు: జిల్లా కలెక్టర్



మహబూబాబాద్, మే5, ప్రభాతవార్త

విద్యుత్‌సంస్థ విజయవంతంగా ముందుకు వెళ్తుందంటే వినియోగదారులే కారణమని జిల్లా కలెక్టర్ కె.శశాంక తెలిపారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని ఆర్తిగార్డెన్‌లో నిర్వహించిన విద్యుత్‌వారోత్సవాల్లో కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ.. వినియోగదారులు సంతృప్తికరమైన సేవలందిస్తేనే సంస్థకు లాభాలు చేకూరుతాయన్నారు. తెలంగాణ రాకముందు విద్యుత్ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొనేవారమని రాష్ట్రం సాదించుకున్న తర్వాత నాణ్యమైన విద్యుత్ పొందుతున్నామన్నారు. సబ్‌స్టేషన్‌ల నిర్మాణాలు పెరిగాయని, సిబ్బంది కొరతకూడా లేదని ఉత్పత్తిని పెంచుకోవడంతో డిమాండ్‌కు చేరుకోగలిగామన్నారు. జిల్లాలో 2లక్షల కనెక్షన్‌లు ఉండగా ఒక లక్ష వ్యవసాయ కనెక్షన్‌లు ఉన్నాయన్నారు. విద్యుత్ భద్రతపై సరైన అవగాహన లేకనే 2022లో 38మందిని కోల్పోయామన్నారు. 50శాతం ఎస్సి,ఎస్టి జనాభా ఉన్న జిల్లాలో 33గ్రామాలను దత్తత తీసుకొని అవగాహన పరుచడం అభినందనీయం అన్నారు. విద్యుత్ కనెక్షన్‌లు ఇవ్వడంలో 95శాతం కులధృవీకరణ పత్రాలు ఉన్నాయని మిగతా వారికి కూడా ధృవీకరణ పత్రాలు జారీచేసుందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాలలో విద్యుత్ అధికారుల సమాచారం తప్పనిసరిగా ఉండాలన్నారు. అనంతరం లైన్‌మెన్‌లకు విద్యుత్ భద్రత వస్తువులను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఎస్.ఈ నరేష్, డిఈ విజయ్, సునితదేవి, మధుసూదన్, ఎఈలు విద్యుత్‌శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలపై పర్యవేక్షణ ఉండాలి: కలెక్టర్



మహబూబాబాద్, మే5, ప్రభాతవార్త

ధాన్యం, మొక్కజోన్న కొనుగోలు కేంద్రాలు సమర్ధవంతంగా నిర్వహించేందుకు అధికారుల పర్యవేక్షణలో మొదటి ప్రాధాన్యం కొనుగోలు కేంద్రాలకే ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదేశించారు. శుక్రవారం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సెంటర్ ఇంచార్జ్‌లు ప్రతి కేంద్రంలోఉండే విధంగా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. కేంద్రానికి తీసుకవచ్చే రైతుల వివరాలు, ధాన్యం వివరాలను తప్పనిసరిగా రిజిస్టర్‌లోనమోదు చేయాలన్నారు. మాయిచ్చర్ వీటర్ ద్వారా తేమశాతాన్ని పరిశీలించి కొనుగోలు చేయాలని అట్టిధాన్యాన్ని అదేరోజు మిల్లర్‌లకు రవాణా చేయాలన్నారు. వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొని కొనుగోలు కేంద్రాలలో ధాన్యం నిల్వ ఉంచకుండా నిరంతరం అధికారులు పర్యవేక్షించాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు టోకెన్ ఇచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, గన్ని బ్యాగులు రైతులకు అందజేయాలన్నారు. అందుబాటులో10లక్షల గన్ని బ్యాగులు అందుబాటులో ఉన్నట్లు కలెక్టర్ తెలియజేశారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, వ్యవసాయ అధికారి ఛత్రునాయక్, డిఆర్‌డివో సన్యాసయ్య, సహకార శాఖ అధికారి ఖుర్షిద్, తహాశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# కారోబార్‌లకు ఉద్యోగభద్రత కల్పించాలి

మరిపెడ, మే5, ప్రభాతవార్త

గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న కారోబార్‌లు, బిల్‌కలెక్టర్‌లును అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులుగా ప్రత్యేక హోద కల్పించి ఉద్యోగభద్రత కల్పించాలని కారోబార్‌ల సంఘం మండల అధ్యక్షుడు ఎస్‌కె జానిమియా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయం ఆవరణలో కారోబార్‌ల సంఘం ఆధ్వర్యంలో నిరవదిక సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందికి జివో 51ని సవరించి సపాయి, పంపుఆపరేటర్, ఎలక్ట్రిషన్, ట్రాక్టర్‌డ్రైవర్ లకు హోదా కల్పించి కనీస వేతనంగా రూ. 15500 చెల్లించాలని కోరారు. సిబ్బంది వేతనాలు జిపి నుండి కాకుండా నేరుగా



ప్రభుత్వమే చెల్లించాలన్నారు. ప్రమాదంలో చనిపోతో కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, 10లక్షల ఎక్స్‌గ్రెషియా, సాధారనంగా మరణిస్తే రూ.5లక్షలు చెల్లించాలని లేనిపక్షంలో సమ్మెను మరింత ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కారోబార్‌లు యాదగిరి, నరేష్, మహేష్, వేణుగోపాలచారి, హుస్సెన్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, తొర్రూరు

# నీటి సమస్య లేకుండా చూస్తాం



మహబూబాబాద్, నెహ్రూసెంటర్, మే5, ప్రభాతవార్త

మున్సిపాలిటి పరిధిలో ప్రజలకు నీటి సమస్యలేకుండా ముందస్తు జాగ్రత్తలు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కమీషనర్ ప్రసన్నరాణితో కలసి ఏటిగడ్డతండా వద్ద నిరుపయోగం ఉన్న ఫిల్టర్‌బెడ్, పంప్ హౌజ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవి దృష్ట్య నీటి ఎద్దడి రాకుండా మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఒక్కరికి నీరందేలా చూస్తామన్నారు. పంప్‌హౌజ్‌ను ఉపయోగంలోకి తెచ్చి నీటికోరత లేకుండా అధికారులకు, కాంట్రాక్టర్‌లకు సూచించారు. వారి వెంట డిఈ ఉపేందర్, ఎఈ సురేష్, కౌన్సిలర్ పోతురాజు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# గ్రంథాలయ అభివృద్ధికి పాటుపడాలి

మహబూబాబాద్, మే5, ప్రభాతవార్త



జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఒసిలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, అదనపు కలెక్టర్ అభిలాషఅభినవ్‌తో కలసి సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. అభివృద్ధిలో భాగంగా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ అద్దెకివ్వడం కోసం ప్రకటన ఇవ్వాలన్నారు. జిల్లాలో 12గ్రంథాలయాలు ఉండగా అందులో 8సొంత భవనాలు ఉన్నట్లు పెర్కొన్నారు. గ్రంథాలయాలు లేనిచోట ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జెడ్పిసీఈవో రమాదేవి, అధికారులు ప్రసన్నరాణి, శ్రీనివాస్, కుమార్, రాజు, దన్‌సింగ్, తానేశ్వర్, శ్రీలత, వీరేందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ దీక్షలో బుద్ధపౌర్ణమి జయంతి



మహబూబాబాద్ రూరల్, మే5, ప్రభాతవార్త

ప్రభుత్వం విదుల్లో చేర్చుకునే సమయంలో గత మూడు సంవత్సరాల క్రితం ఇచ్చిన హామిని అమలు చేయాలని కోరుతూ గత వారం రోజుల నుండి గ్రామపంచాయతీ జూనియర్ కార్యదర్శులు మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమీపంలో నిరాహార దీక్షను చెపట్టారు. దానిలో భాగంగానే శుక్రవారం గౌతమబుద్దుని జయంతిని పురస్కరించుకొని జూనియర్ కార్యదర్శులు దీక్షలో కుటుంబ సభ్యులతో కలసి బుద్దుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జూనియర్ కార్యదర్శులు మాట్లాడుతూ.. మూడు సంవత్సరాల తర్వాత గ్రామపంచాయతీలో పనిచేస్తున్న జూనియర్ కార్యదర్శుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన ప్రభుత్వం నాలుగు సంవత్సరాలు అయినప్పటికీ అమలుచేయలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కార్యదర్శులు సుందర్‌నాయక్, శ్రీనివాసన, కుమార్, ఉమేష్, కృష్ణవేణి, రజిత, మహేశ్వరి, పార్వతి, ఉమారాణి, శేఖర్, లక్ష్మణ్, సతీష్, వెంకటేశ్వర్లు, నరేష్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఎర్రబెల్లి ఇలాకలో "చెరువు కబ్జా"

**కాంట్రాక్టర్ ఇష్టారాజ్యం**

**వత్తాసు పలుకుతున్న అధికారులు**

*తొర్రూరు రూరల్, మే 5, ప్రభాతవార్త*

ప్రభుత్వం రహదారులేని గ్రామాలు, తండాలకు రహదారుల నిర్మాణం చేయాలని లక్ష్యంతో కోట్లాది రూపాయలు మంజూరు చేసింది. కొంతమంది అధికారులు కాంట్రాక్టర్ ఇచ్చే ముడుపులకు కక్కుర్తిపడి రహదారి రూట్‌మ్యాప్ ఎలాగుందో ఏమోగాని మండలంలోని చెర్లపాలెం నుండి హరిపిరాల గ్రామానికి వెళ్లే మార్గమద్యలో ఉన్న చికటాయపాలెం గ్రామం సమీపాన ఉన్న ఎక్కల్‌దేవమ్మ చెరువు చివరి భాగం నుండి రహదారికి అనుమతుల్లేకున్నా అధికారుల సహకారంతో సంబందిత కాంట్రాక్టర్ దర్జాగా రోడ్డు నిర్మాణం చేపడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ చెరువు నుండి రహదారి నిర్మాణం పూర్తి అయితే ఇక ఆ చెరువంతా కబ్జాదారుల చేతుల్లోకి పోకతప్పదని గతంలో రోడ్డు పనులు చేస్తున్నప్పుడు చెరువు మద్యలో నుండి ఎలా నిర్మాణం చేస్తారో అని అడిగినప్పటికీ అదేం పట్టించుకోకుండా నిర్మాణం చేపడుతున్నారని ఆరోపిస్తున్నారు. అంతేగాకుండా స్వయంగా చెరువు కబ్జా అవుతుందని రైతులు ఆందోళన చేసి సంబందిత శాఖ అధికారులకు విన్నవించుకున్నా పట్టింపులేదని వాపోతున్నారు. స్వయంగా రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న తొర్రూరు ప్రాంతంలోనే కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరించడం ఎంటని రైతులు ప్రశ్నిస్తున్నారు. అంతేకాదు రహదారి నిర్మాణం కూడా నాణ్యత లేకుండా చేయడం వలన వాహనదారులకు గాని, ప్రజలకు, పశువులకు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. వచ్చేది వర్షాకాలం చెరువు నిండ వర్షపు నీరు చేరడంతో చెరువుకట్ట కూడా ఈ రోడ్డుతో ప్రమాదం వాటిల్లుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా మంత్రిగాని, సంబందిత శాఖల అధికారులు గాని ప్రమాదాలు జరుగకముందే ముందస్తు చర్యగా చెరువు నుండి వేసిన రోడ్డును తొలగించి మరోచోట నుండి నిర్మించాలని ఆ ప్రాంత రైతులు వేడుకుంటున్నారు.

## వాహనాల వెంట ధృవపత్రాలు ఉండాలి

*నెల్లికుదురు, మే 5, ప్రభాతవార్త*



ప్రతి వాహనాల వెంట వాహనాలకు, డ్రైవర్లకు సంబందించిన ధృవీకరణ పత్రాలు ఉంచుకోవాలని స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సెక్రెట్‌హార్ట్ల పాఠశాల జామ్లతండా క్రాస్‌రోడ్డువద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహన ఛోదకులకు పలు సూచనలు, సలహాలు అందించి, వాహనాలకు సంబందించిన ధృవీకరణ పత్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

## పల్లె రవికుమార్ ఎంపిక పట్ల హర్షం

*నెల్లికుదురు, మే 5, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్మీక సహాకార సంస్థ రాష్ట్ర చైర్మెన్‌గా సీనియర్ జర్నలిస్టు పల్లె రవికుమార్ గౌడ్‌ను ఎంపిక చేయడం హర్షనీయమని తెలంగాణ గౌడసంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, బొడ్లాడ సర్పంచ్ మండ సుష్మాగౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.....ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర సాధనకోసం జర్నలిస్టులను ఐక్యం చేసి అలుపెరుగని పోరాటం చేసిన రవికుమార్‌కు పదవిరావడంతో గౌడులకు గౌరవం దక్కినట్లైయిందన్నారు. గౌడ్‌లను గుర్తించి ఆయనకు పదవి ఇచ్చిన సిఎం కేసిఆర్, మంత్రి కేటిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమసంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి గొల్లపెల్లి విజయబాబు గౌడ్, సంఘం నేతలు కొయ్యేడి వెంకటేశ్వర్లు, పొన్నం రాము, బత్తిని అజయ్ కుమార్ తదితరులు ఎల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలని ప్రత్యేక పూజలు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



రానున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించాలని వేడు కుంటూ రామగుండం కార్పొరేషన్ 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు గోదావరిఖనిలోని హను మాన్ దేవాలయాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో 11 టెంకాయలు సమర్పించి, ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం హనుమాన్ మాలాధారణ స్వాములకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

## 8న ప్రియాంక గాంధీ సభకు తరలిరండి

*నెల్లికుదురు, మే 5, ప్రభాతవార్త*



ఈ నెల 8న సరూర్‌నగర్‌లో టిపిసిసి ఆధ్వర్యంలో చేపడుతున్న నిరుద్యోగ నిరసన సభకు ప్రియతమ నాయకురాలు ప్రియాంక గాంధీ విచ్చేస్తున్న క్రమంలో నిరుద్యోగ యువత బారీ సంఖ్యలో తరలిరావాలని నెల్లికుదురు పిఎసిఎస్ డైరెక్టర్, కాంగ్రేస్ యువనాయకులు గుగులోతు బాలాజీ నాయక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వం మోసాలతో పాలన కొనసాగిస్తుందన్నారు. ఈ క్రమంలో నిరుద్యోగులను పేపర్ లీకేజీలతో మోసాలతో పాల్పడి, నిరుద్యోగుల జీవితాల్లో చీకటి నింపుతున్న ఈ ప్రభుత్వంను చీకటిలోకి పంపించిడానికి ప్రతి నిరుద్యోగి సైనికుల్లా తరలివచ్చి, టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి చేపట్టిన నిరుద్యోగ నిరసన సభకు మద్దతు తెలుపాలన్నారు.

## జిపి కార్మీకుల వేతనాలను ప్రభుత్వమే చెల్లించాలి

*ఇనుగుర్తి, మే 5, ప్రభాతవార్త*



గ్రామపంచాయతీ కార్మీకుల వేతనాలను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని కాంగ్రేస్ పార్టీ సినియర్ నాయకులు బైరు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ...గ్రామాల్లో పారిశుద్ద్య పనిలో చెత్తచెదారాన్ని తొలగించి గ్రామాన్ని శుభ్రంగా ఉంచుతున్న సిబ్బందికి సరైన సమయంలో వేతనాలు రాకపోవడంతో వారి కుటుంబాలు ఆర్ధికంగా ఇబ్బందులకు గురౌతున్నారన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వమే నెలనెల వేతనాలు వారివారి వ్యక్తిగత ఖాతాల్లో జమచేయాలన్నారు.

## వాలిబాల్ శిక్షణ శిభిరం సందర్శన

*ఇనుగుర్తి, మే 5, ప్రభాతవార్త*



మండల కేంద్రంలో వాలిబాల్ శిక్షణ శిభిరంను శుక్రవారం భారత మాజీ వాలిబాల్ కోచ్ దామోదర్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... యువకులు శ్రద్దతో క్రీడా శిభిరంను ఉపయోగించుకోవాలని, క్రి,శే కందుకూరి కొమురయ్య శిక్షణలో అనేక మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్ధాయిలో రాణించి, మంచి మంచి ఉద్యోగాలు సాధించి జీవితాల్లో స్ధిరపడ్డారన్నారు. ఈ శిక్షణ శిభిరంలో శిక్షణ పొందుతున్న 40మంది క్రీడాకారులకు రాణించాలని సూచిస్తు, పలు మెలకువలు క్రీడాకారులకు అందచేశారు. సందర్శనకు వచ్చిన దామోదర్‌రెడ్డిని ఇనుగుర్తి సర్పంచ్ రాంమ్మూర్తి, పింగిలి శ్రీనివాస్, మాజీ వాలిబాల్ కోచ్ సట్ల బిక్షపతి, బొబ్బిలి మల్లారెడ్డి, వ్యాయామ ఉపాద్యాయులు రాజేందర్, శిభిరం కోచ్ కూటికంటి కిరణ్ కుమార్, రాజు, అవుల మదు, రాకేష్, బూర ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

*తొర్రూరు రూరల్, మే 5, ప్రభాతవార్త*

కర్ణాటక ఎన్నికల్లో లబ్ధిపొందేందుకు కాంగ్రెస్‌పార్టీ మేనిఫెస్టోలో భజరంగ్‌దళ్‌ను నిషేదిస్తామని ప్రకటించి యావత్ హిందుసమాజాన్ని అవమానించిందని ఇలాంటి వ్యాఖ్యలు మానుకోవాలని బిజెపి నియోజకవర్గ ఇంచార్జి సోమయ్య అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హిందువుల మనోబావాలు కించపరిచే విధంగా కాంగ్రెస్‌పార్టీ వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. తక్షణమే హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో గెలువడం కోసం హిందూసమాజాన్ని అవమానించడం తగదని, హిందూసమాజం సంఘటితమై కాంగ్రెస్‌పార్టీని తరిమికొట్టడం ఖాయం అని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో పల్లెకుమార్, బోమ్మనబోయిన కుమార్, పైండ్ల రాజేష్, యాకయ్య, రాజ్‌కుమార్, గట్ల భరత్, నూకల నవీన్, మహార్షి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సహదేవ్‌పై చర్యలు తీసుకోవాలి

*దంతాలపల్లి, మే5, ప్రభాతవార్త*



ముదిరాజ్‌లను కించపరిచే విధంగా మాట్లాడిన ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్‌పై చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు చిల్ల నిరంజన్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ముదిరాజ్‌ల అభివృద్ధికై ప్రభుత్వం మండలంలోని కుమ్మరికుంట్ల చెరువులో ఉచితంగా చేపపిల్లలను పోసి ముదిరాజ్‌లను ప్రొత్సహిస్తుంటే సంఘం జిల్లా అధ్యక్షుడు సహదేవ్ అనుచరులకు రూ.50కే కేజి చోప్పున చెరువులను లీజుకు ఇప్పించి ముదిరాజ్‌ల అభివృద్ధికి అడ్డుపడుతున్నాడని ఆరోపించారు. వెంటనే ముదిరాజ్‌లకు సహదేవ్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మంగమ్మ, సోమక్క, ధర్మయ్య, యాకయ్య, రామకృష్ణ, బాలరాజు, భరత్, హరికృష్ణ, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిపి సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి

*తొర్రూరు రూరల్, మే5, ప్రభాతవార్త*

గ్రామాభివృద్ధిలో తమవంతు పాత్ర పోషిస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కారోబార్, పంచాయతీ కార్మికుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంగరబోయిన సంతోష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ..కారోబార్‌లుగా విదులు నిర్వహిస్తున్న వారిని బిల్‌కలెక్టర్‌లుగా గుర్తించాలన్నారు. 52జివో ప్రకారం తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మదు, రాజు, మహేందర్, గుంషావళి, యాకన్న, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభలో మాట్లాడేందుకు సమయం కేటాయించాలని వినతి

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

ఈ నెల 8న గోదావరిఖని లో జరుగ నున్న రాష్ట్ర పురపాలక, ఐటి శాఖ మం త్రి కెటిఆర్ బహి రంగ సభ లో వైఎ స్సాఆర్ టిపి తరుపున తనకు మాట్లా డేందుకు సమ యం కేటాయిం చాలని రామ గుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్‌ను పార్టీ రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి జిమ్మిబాబు కోరుతూ శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బందికి వినతి పత్రాన్ని సమర్పించారు. రామగుండం ప్రజాప్రతినిధిగా ఎమ్మెల్యే కోరుకంటి చందర్ సైతం పార్టీలకు అతీతంగా పలు సూచనలను పరిగణలోకి తీసుకొని రామగుండం అభివృద్ధికి తోడ్పాటును అందించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు

# కమనీయం.. లక్ష్మీనారాయణుడి కళ్యాణం

**గూడూరు, మే 5, ప్రభాతవార్త**

గూడూరులోని శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయంలో కొనసాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి స్వామి వారి తిరు కళ్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. ఆరోజు ఉదయం నుండి నిర్దేశిత కార్యక్రమాల ప్రకారం పూజలు, హోమాలు నిర్వహించారు. అదేరోజు రాత్రి సాంప్రదాయ రీతిలో నిర్వహించిన ఎదుర్కోళ్ల కార్యక్రమం భక్తులను అలరించింది. పట్టణంలో దేవతామూర్తుల ఊరేగింపు అనంతరం ఆలయ ప్రాంగణంలో సర్వాంగ సుందర ంగా అలంకరించిన కళ్యాణ మండపంలో స్వామి వారి కళ్యాణోత్సవాన్ని అర్చక స్వాములు కడు కమనీయంగా నిర్వహించారు. స్వామి వారి



కళ్యాణోత్సవానికి భక్తులు ధన, కనక, వస్తు రూపేణా ఇతోధికంగా సమర్పించుకున్నారు. పెద్దెత్తున తరలివచ్చిన భక్తులు స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి పులకించి పోయారు. స్వామి వారి సేవకమండలి సభ్యులు ఆలయ ప్రాంగణాన్ని సుందరంగా అలంకరించి భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఆలయ స్థానాచార్యులు వేదాంతం వరదరాజాచార్యులు, అర్చకులు వేణుగోపాలాచార్యుల ఆధ్వర్యంలోని ప్రత్యేక అర్చకబృందం వేదమంత్రాలతో కళ్యాణోత్సవం జరపగా ఈ వేడుకలో ఆలయ కమిటి చైర్మన్ ఏపూరు శ్యాంసుందర్‌రెడ్డి, అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్, తహసిల్దార్ అశోక్‌కుమార్, ఏపూరు రవీందర్‌రెడ్డి, ఏపూరు వెంకటరెడ్డి, విశ్రాంత విద్యాశాఖ డైరెక్టర్ రావుల సురేందర్‌రెడ్డి, శ్రీరాంరెడ్డి, నూకల సురేందర్‌లతో పాటు పలువురు ఆలయ కమిటి ప్రతినిధులు, లక్ష్మీనారాయణస్వామి సేవాసమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీహేమాచల లక్ష్మీనృసింహస్వామి కళ్యాణం

**మంగపేట మే5, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనృసింహస్వామి తిరుకళ్యాణ మహోత్సవాన్ని శుక్రవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి దేవస్థానం అమరవాధి మురళీకృష్ణ మాచార్యులు బృంధం పర్యవేక్షణలో, ఆలయ ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలో వైభవంగా నిర వ్రహించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ చైర్మెన్ నూతలకంటి ముకుంధం, ఇఓ శ్రావనపు సత్యనారాయణ. ఆదే విధంగా భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే పోదెం వీరయ్య ముఖ్య అతిధిగా హాజరై అమ్మవార్లకు-స్వామి వారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు అందించారు. మధ్యాహ్నం 12గంటలకు అభిజిత్ లగ్నమందు తిరుకళ్యాణం వైభవంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మల్లూరు గుట్టపై 10రోజుల పాటు శ్రీహేమాచల లక్ష్మీనృసింహ స్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా



నిర్వహిస్తారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ, ఇఓ ఏర్పాటు చేశారు. ఉదయం నుండే ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడంతో కళ్యాణ మండపం కిక్కిరిసి పోయింది. దేవాదాయ శాఖ నుండి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు తీసుకురావడంతో వాటిని చైర్మెన్, ఇఓ పూజారులకు అందించారు. అదే విధంగా ఎమ్మెల్యే పోదెం వీరయ్య పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను స్వామి వారికి సమర్పించారు. జాతీయ మిర్చిటాస్క్ ఫోర్స్ కమిటీ డైరెక్టర్ నాళిరెడ్డి సాంబశివారెడ్డి కుటుంబ సమేతంగా కళ్యాణానికి హాజరై కేరళ రాష్ట్రం నుండి ప్రత్యేకంగా యాలకులతో తయారు చేయించిన సుగంధ మాలతో పాటు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు లక్ష్మీనృసింహ స్వామికి అందించారు. సాయంత్రం చతుసా ్థనార్చన, నివేదన చేశారు. ఏటూర్‌నాగారం సిఐ రాజు, మంగపేట ఎస్ఐ తాహెర్‌బాబా, తాడ్వాయి ఎస్ఐ వెంకటేశ్వర్‌రావు ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులను ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం ప్రతి సంవత్సరం కళ్యాణం రోజున భక్తులకు గుట్టపై అన్నధాన కార్యక్రమాన్ని గాంధీనగర్, నర్సింహసాగర్ గ్రామ ప్రజలు నిర్వహిస్తారు. ఈసారి కూడా సుమారు 5వేల మంది వరకు భక్తులకు అన్నధాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# గూడూరులో వంచ రవీందర్‌రెడ్డి వర్ధంతి

**గూడూరు, మే 5, ప్రభాతవార్త**

దివంగత సిపిఐ ఉమ్మడి వరంగల్ సమితి సభ్యుడు వంచ రవీందర్‌రెడ్డి 12వ వర్ధంతిని ఆ పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం గూడూరులో నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రవీందర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండలంలో పార్టీ బలోపేతం కొరకే కాకుండా మలిదశ తెలంగాణా ఉద్యమంలో రవీందర్‌రెడ్డి చురుకైనా పాత్ర పోషించాడని, స్థానికంగా వీధి వ్యాపారుల అడ్డాల కొరకు పోరాడాడని జిల్లా కౌన్సిల్ సభ్యుడు నర్రా శ్రావణ్ అన్నారు. పార్టీ పరంగానే కాకుండా జర్నలిస్టుగా కూడా ఆయన అందించిన సేవలు గొప్పవన్నారు. రోడ్డు ప్రమాదంలో ఆయన అకాల మృతి పార్టీకి లోటుగా మిగిలిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో మాలోతు రవీందర్, వి.చిరంజీవి,



మహేష్, శ్రీను, ఎం శ్రీనివాస్, నరేష్‌గౌడ్ పాల్గొన్నారు.

# పసుపుమయం కానున్న ఏజెన్సీ ..

**తాడ్వాయి, ప్రభాతవార్త :**



ఏజెన్సీ ప్రాంతం అంతా పసుపు పచ్చ జెండాలతో పసుపుమయం కానుంది. టిడిపి తెలుగు తమ్ముళ్ళు తెలుగుదేశం పార్టీకి పూర్వవైభవం తేనున్నారు. ములుగు జిల్లా కేంద్రంలోమినీ మహానాడు నిర్వహించేందుకు టిడిపి సీనియర్ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. వారం రోజుల ముందు నుండే మినీ మహానాడు నిర్వహణను నిర్వహించుటకు ప్రతి మండలం నుండి ఐదుగురు వంతున హైద్రాబాద్ వెళ్ళి చంద్రబాబునాయుడును కలిసినట్లు తెలుస్తుంది. గ్రామ గ్రామాన పసుపు జెండా రెపరెపలాడనుంది. టిడిపికి మళ్ళీ నియోజకవర్గంలో భారీ ఎత్తున మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, టిడిపిని జెండా ఎగురవేయాలని నిశ్చయించుకున్నారు. మినీ మహానాడు ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం చంద్రబాబు సైతం రానున్నట్లు తెలిపారు. ములుగు నియోజకవర్గం ఇంచార్జ్ ధరావత్ దేవా, విలేకర్లతో మాట్లాడుతూ .. ఈ నెల 9న ములుగులో మినీ మహానాడు బహిరంగ సభను భారీ ఎత్తున నిర్వహించతలపెట్టినట్లు తెలిపారు. 15 రోజుల ముందు నుండే ఆయా మండలాల వారీగా పర్యటిస్తూ టీడీపీ శ్రేణులను కలుస్తున్నారు. ఎలాగైన చేసి ములుగులో మళ్ళీ పచ్చజెండా ఎగురవేయాలని సైకిల్‌కు స్పీడ్ పెంచాలని నిశ్చయించుకున్నారు. అంతేకాకుండా తాడ్వాయి మండలంలోని సమ్మక్క సారలమ్మ దేవతలను దర్శించుకుని సమ్మక్క జాతర సన్నిధి నుండే టీడీపీ సభ్యత్వ నమోదును ప్రారంభించినట్లు తెలిపారు. ఈ విషయం నలుమూలల తెలియడంతో టీడీపీ కార్యకర్తలు, నాయకులు, సీనియర్ నాయకులు సైతం మరుగున పడిన నియోజకవర్గ స్థాయి నాయకులు కాంగ్రెస్, టీఆర్ఎస్ నుండి చంద్రబాబు సమక్షంలో టీడీపీకి రానున్నట్లు తెలుస్తుంది. దీనిని బట్టి చూస్తే టీడీపీకు మళ్ళీ పూర్వవైభవం సంతరించుకోనుందని పలువురు పేర్కొంటున్నారు.

## జెపిఎస్‌ల కోసం బిజెపి పోరాటం



**గూడూరు, మే 5, ప్రభాతవార్త**

జూనియర్ పంచాయతి కార్యదర్శుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కొరకు వారు చేపట్టిన సమ్మెకు మద్దతు నిలిచి బిజెపి వారి పక్షాన పోరాడుతుందని బిజెపి గిరిజనమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జాటోతు హుసేన్‌నాయక్ అన్నారు. గూడూరు మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో జూనియర్ పంచాయతి కార్యదర్శులు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె శిబిరాన్ని ఆయన స్థానిక ఆ పార్టీ నాయకులతో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా జెపిఎస్‌లకు తమ సంఘీభావం తెలిపారు. గ్రామాల్లో నిత్యం తమ సేవలందిస్తున్న జూనియర్ పంచాయతి కార్యదర్శుల సర్వీసులు రెగ్యులర్ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ఉదాసీన వైఖరిని ఆయన ఎండగట్టారు. రాష్ట్ర ంలోని నిరుద్యోగులను, ఉద్యోగులను ప్రతి సారి మోసం చేస్తున్నారని ఆరోపించారు. శిబిరంలో బైఠాయించి జెపిఎస్‌లతో పాటు ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు మెరెడ్డి సురేందర్, సమ్మెట సుధాకర్, గుగులోతు రాంబాబు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా శిబిరాన్ని సందర్శించిన హుసేన్‌నాయక్‌కు జెపిఎస్‌ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్, రమేష్‌లు తమ డిమాండ్లకు సంబంధించిన వినతిపత్రాన్ని అందజేసారు.

## బాలుర హైస్కూల్‌లో వేసవి శిక్షణా శిబిరం

**గూడూరు, మే 5, ప్రభాతవార్త**

క్రీడలు, చిత్రలేఖనంలో విద్యార్థుల ప్రతిభను వెలికి తీసి వారిని ప్రోత్సహించే లక్ష్యంతో స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో ఈనెల 6 నుండి ప్రత్యేక వేసవి శిక్షణా శిబిరం నిర్వహించనున్నట్లు కాంప్లెక్స్ హెచ్ఎం పొడెం కాంతారావు, కోఆర్డినేటర్ చందా తెలిపారు. మండలంలోని వివిధ పాఠశాలల్లో చదువుకుంటూ గూడూరు ఆవాసప్రాంత పరిధిలో నివాసముంటున్న 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ఈ శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇదే సందర్భంగా విద్యా సంబంధిత అంశాలైన గణితం, ఆంగ్లం, భౌతిక శాస్త్రాలకు చెందిన మౌలిక భావనలు కూడా విద్యార్థులకు విషయ నిపుణులైన ఉపాధ్యాయులు బోధిస్తారని తెలిపారు. ఇందుకు మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సహకరించి శిబిరం విజయవంతం చేయడానికి కృషి చేయాలన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈమేరకు శుక్రవారం నిర్వహించిన సన్నాహక సమావేశంలో హెచ్ఎంలు చీర భిక్షపతి, జి.పూల్‌సింగ్, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

## సిరి ధాన్యాల సాగును ప్రోత్సహించాలి

**గూడూరు, మే 5, ప్రభాతవార్త**

గ్రామాలలో సిరి ధాన్యాల సాగును ప్రోత్సహించే దిశగా వైద్యశాఖ ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు రైతులకు అవగాహన కలిగించాలని ఉజ్వల ప్రాజెక్టు ఇంప్లిమెంటర్ కుసుమ సురేష్ కోరారు. మండలంలోని అయోధ్యాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో లోధి సంస్థ ఆధ్వర్యంలో ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లతో శుక్రవారం నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. విచ్చలవిడిగా రసాయన ఎరువులు ఉపయోగించి సాగు చేస్తున్న ఆహార ధాన్యాలు, కూరగాయలు తిని ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని, రసాయన ఎరువులు వాడకుండా సాగు చేసే పంటల గురించి వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పిచ్చిరెడ్డి, వైద్యాధికారి యమున, సిబ్బంది పాల్గొన్నారు.

## సరూర్‌నగర్ సభకు తరలిరండి

**గంగారం, మే 5, ప్రభాతవార్త**

రాష్ట్రంలో నిరుద్యోగుల కోసం టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఈనెల 8న హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో నిర్వహిస్తున్న నిరుద్యోగ నిరసన సభకు గంగారం మండలంలోని నిరుద్యోగ యువకులు తరలిరావాలని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు కోరారు. రాష్ట్ర యువతకు అండగా నేనున్నానంటూ నిరుద్యోగ నిరసన సభకు ఢిల్లీ నుండి ప్రియాంకగాంధీ తరలివస్తున్నారని, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క నాయకత్వంలో మండలం నుండి సభకు భారీగా తరలి వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సువర్ణపాక

# సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోనే రైతురాజ్యం

(మొదటి పేజీ తరువాయి..)

శుక్రవారం మండల రైతుసేవా సహకార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం మంత్రి దయాకర్‌రావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వానికి భారమైనా రైతులకోసమే సీఎం కేసీఆర్ ఒకవైపు ధాన్యం, మరోవైపు మక్కలను కొనుగోలు చేస్తున్నారన్నారు. ప్రకృతి ప్రకోపిస్తే రైతులు నిండా మునుగుతుంటే అకాల వర్షాలు రైతాంగాన్ని అతలాకుతలం చేస్తుంటే దేశంలో ఎక్కడా లేని విధంగా ఎకరాకు రూ.10వేల పరిహారాన్ని ప్రకటించారని తెలిపారు. చివరకు ధాన్యం తడిసిపోయి మొలకెత్తుతుంటే దాన్నికూడా కొనుగోలు చేస్తామని ప్రకటించారని తెలిపారు. మక్కలను పంటలుగా వేయవద్దని చెప్పినా రైతులు వేశారని, ఐతే రైతుల పరిస్థితిని అర్థం చేసుకున్న కేసీఆర్ మక్కలను కొనుగోలు చేస్తామని మద్దతు ధర ప్రకటించే సరికి ప్రైవేటు వ్యాపారులు కూడా మక్కలకు రేటుపెంచారని చెప్పారు. ఇలా రైతుల కోసం ఎన్నో విధాలుగా సీఎం కేసీఆర్ చేస్తుంటే ప్రతిపక్షాలు మాత్రం లేనిపోని ఆరోపణలు చేస్తున్నాయన్నారు. ఇంతకాలంగా రైతులను ప్రతిపక్షాలు అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకుంటే ఈరోజు ఈ పరిస్థితి ఉండేదా అని మంత్రి ప్రశ్నించారు. రైతుల ధాన్యం కొనుగోలు తరహాలోనే మక్కల కొనుగోలు కూడా జరుగుతుందని, రైతులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్‌కుమార్, డీసీఎస్‌వో రోజారాణి, డీసీఓ కిరణ్‌కుమార్, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడినడ, డీఎం సంధ్యారాణి సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, సొసైటీ డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ జెండాను రెపరెపలాడించడమే లక్ష్యం..

**-బిఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తాం..**

**-బిఆర్ఎస్ నాయకులు బెల్లంకొండ నర్సింగరావు**

**-సింగరేణి విశ్రాంత ఉన్నతాధికారి కొమ్మిడి భూమారెడ్డి**



**కాటారం, మే 5, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తూ బిఆర్ఎస్ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా కృషి చేస్తామని రిటైర్డ్ డిఎస్‌పి, బిఆర్ఎస్ నాయకులు బెల్లంకొండ నర్సింగరావు, సింగరేణి విశ్రాంత ఉన్నతాధికారి కొమ్మిడి భూమారెడ్డి అన్నారు. శుక్రవారం కాటారం మండలకేంద్రంలోని బొమ్మ మల్లారెడ్డి స్వగృహంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి వారు మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ రాష్ట్రంలో హ్యాట్రిక్ సాధించడం తథ్యం అని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. మంథని నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ తరపున అధిష్టానం ఎవరిని నియమించిన కానీ పార్టీ ఆదేశానుసారం ప్రచారం నిర్వహిస్తూ గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతామని వెల్లడించారు. బిఆర్ఎస్ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా తాను స్వయంగా క్రియాశీలక రాజకీయాల్లోకి వచ్చానని భూమారెడ్డి వెల్లడించారు. ముఖ్యమంత్రి కేసిఆర్, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్ సారథ్యంలో వారి ఆదేశాల మేరకు పార్టీ పటిష్టత కోసం కృషి చేయడం జరుగుతందని వెల్లడించారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి సిఎం కేసిఆర్ నేతృత్వంలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. సచివాలయాన్ని ఎంతో అద్భుతంగా నిర్మించారని, కేసిఆర్ ఎంతో ఆలోచన విధంగా దేశంలోనే నంబర్ వన్‌గా తెలంగాణ రాష్ట్ర సచివాలయానికి ఒక గుర్తింపు తెచ్చారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఢిల్లీలో కూడా ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కేసిఆర్‌ను దేశానికి ప్రధానిగా, రాష్ట్రంలో కేటిఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడాలన్నదే తమ అభిమతమని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. తాము ఎవరికి కూడా పోటీ కాదని, బిఆర్ఎస్ పార్టీ పటిష్ట పరుచడమే తమ లక్ష్యంగా వారు పేర్కొన్నారు. మంథని నియోజకవర్గం ఒకప్పుడు 7మండలాలుగా విస్తరించి ఉండేదని సిఎం కేసిఆర్ కృషి వల్ల అందరికీ పారదర్శక పాలన లభించాలని నియోజకవర్గంలో మరో రెండు మండలాలను ఏర్పాటు చేశారన్నారు. అదేవిధంగా జిల్లాలను ఏర్పాటు చేసి జిల్లాకేంద్రాలను అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చి సమస్యలను త్వరితగతిన పరిష్కరమయ్యేల చూస్తున్నారని అన్నారు. నియోజకవర్గంలో కాళేశ్వరంలాంటి అతిపెద్ద ప్రాజెక్టులు నిర్మించి ఈప్రాంత అభివృద్ధికి సిఎం కేసిఆర్ పెద్దపీట వేశారన్నారు. రాష్ట్రంలో మరింత అభివృద్ధి జరుగాలంటే బిఆర్ఎస్ జెండాను రెపరెపలాడించి విజయఢంఖా మోగించాలని, ఇందుకుగాను ప్రతిఒక వర్గం గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ఈసమావేశంలో వారితో పాటు కమాన్‌పూర్ మాజీ ఎంపిపి మల్యాల రాంచంద్ర గౌడ్, మండల నాయకులు బొమ్మ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి కేటిఆర్‌కు స్వాగతం పలికిన నగర మేయర్, జిల్లా కలెక్టర్





**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

గ్రేటర్ వరంగల్ హనుమకొండ జిల్లాలోని అభివృద్ధి పనులకు శంకుస్థాపన పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు శుక్రవారం కిట్స్ కళాశాల మైదానానికి హెలికాప్టర్ ద్వారా నగరానికి చేరుకున్న రాష్ట్ర ఐటి పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావకు పూలమొక్క, పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ బల్దియా కమిషనర్, ఇంచార్జి పి. ప్రావీణ్య ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ప్రముఖ వ్యాపారవేత్త మాంగల్య షాపింగ్ మాల్స్ అధినేత కాసం నమ:శివాయ ఉన్నతాధికారులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌ను ఆదా చేసుకోవాలి

**మరిపెడ, మే5, ప్రభాతవార్త**

విద్యుత్ వినియోగదారులు నాణ్యమైన విద్యుత్ వైర్లను వాడుకొని విద్యుత్‌ను ఆదాచేయాలని మరిపెడ ఏడిఈ లోక్‌నాథ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని సబ్‌స్టేషన్‌లో ఏఈ పావని ఆధ్వర్యంలో విద్యుత్ భద్రతవారోత్సవాల్లో భాగంగా ప్రజలకు విద్యుత్ ఆదాపై దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వినియోగదారులు గుండ్రని బల్బ్‌లకు బదులుగా ఎల్ఈడి బల్బ్‌లను, కుక్కర్‌లకు బదులుగా ప్రెషర్ కుక్కర్‌లను వాడుకొని ఇంట్లో ఎవరు లేనిసమయంలో ఫ్యాన్, లైట్‌లు ఆపివేయాలన్నారు. ఐఎస్ఐ మార్క్ కలిగిన విద్యుత్ పరికరాలను మాత్రమే వాడాలన్నారు. రైతులు డిఎస్ఎం పద్ధతులను తప్పక పాటించినట్లైతే విద్యుత్‌ను ఆదాచేయడంతోపాటు విద్యుత్ ప్రమాదాల నుండి ప్రజలు, రైతులు రక్షణ పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో రుబీన, రమణయ్య, వీరన్న, బిక్కు, మాలు, సైదులు, కట్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# అస్తవ్యస్తంగా హైవే రోడ్డు!

**కోట్లు మంజూరైన ప్రయాణికులకు తప్పనిపాట్లు**

**తాడ్వాయి క్రాస్ నుండి హరితహోటల్ రాక రోడ్డుకు ఇరువైపులా గుంతలు**

**రోడ్డు వెడల్పు పనులు చేపట్టేది ఎన్నడో ..?**

**పట్టించుకోకుండా మానపెడుతున్న అధికారులు**

**నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్న పనులు చేపట్టిన కాంట్రాక్టర్**

**తాడ్వాయి, ప్రభాతవార్త :**



పసరా నుండి ఏటూరునాగారం వరకు గల హైవే రోడ్డు అస్తవ్యస్తంగా మారింది. తాడ్వాయి క్రాస్ నుండి రెండు కిలోమీటర్ల పొడుగు దాక ఏటూరునాగారం వైపున కామారం రోడ్డు వరకు రోడ్డుకు ఇరువైపులా పెద్ద పెద్ద గుంతలు పడ్డాయి. కూలీ పనులకు వెళ్ళిన గ్రామస్తులు, నిత్యావసర పనుల కోసం వచ్చిన ప్రయాణికులు దుకాణాలకు కాలి నడకన వెళ్తున్న క్రమంలో ఎదురుగా వాహనాలు వస్తే రోడ్డు పక్కకు వెళ్తున్నారు. ఈ క్రమంలో పెద్ద పెద్ద గుంతలు ఉండడం వలన కాలు అదుపు తప్పితే గుంతల్లో పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. వారం రోజుల క్రితం మేతకు వెళ్తున్న పశువులు వాహనాలు ఎదురుగా రావడంతో కందకాల్లో పడిన సంఘటనలు జరిగాయి. అంతేకాకుండా దుకాణాలలో సామాన్లు కొనేందుకు వెళ్తున్న ప్రయాణికులు కందకాల వద్దకు వచ్చి పక్కకు తప్పుకోవాల్సి వస్తుంది. అందులో పడి కాలు విరిగితే ప్రాణాలు పోవాల్సి ఒందేనని అంటున్నారు. ఈ విషయాన్ని సంబంధిత శాఖ అధికారులకు పలు దఫాలుగా తెలిపినప్పటికి ఈ చెవితో విని ఆ చెవితో వదిలేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

తాడ్వాయి క్రాస్ నుండి హరిత హోటల్ దాక రోడ్డుకు ఇరువైపులా పెద్ద పెద్ద గుంతలు పడ్డాయి. ప్రమాదకరంగా మారాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రోడ్డు వెడల్పు పనుల కోసం సంబంధిత శాఖ నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కిలోమీటర్నర దూరం వరకు రూ.30 కోట్లను మంజూరు చేశారు. సంవత్సర కాలం దాటినప్పటికి పనులు చేపట్టడం లేదు. గత నెలలో ప్రారంభిస్తామని కాంట్రాక్టర్‌కు చెందిన గుమస్తాలు తాడ్వాయిలోని ఇండ్లకు గుర్తులు పెట్టి వెళ్ళారు. కానీ పట్టించుకోవడం లేదంటున్నారు. సంబంధిత శాఖ అధికారులు కూడా విషయాన్ని నానపెడుతున్నారే తప్ప దృష్టి పెట్టడం లేదు. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ సైతం తాడ్వాయిలోని రోడ్డు వెడల్పు పనులను ప్రారంభించిన దాఖలాలు లేవంటున్నారు. ఇదే కాంట్రాక్టర్ చిన్నబోయిన పల్లిలో సైతం రోడ్డు పనులను చేపట్టారు. అక్కడ పనులను మూసిన తరువాతనే తాడ్వాయిలో చేపడతానని తెలిసినట్లు సంబంధిత శాఖ అధికారుల ద్వారా తెలిసింది. ఇంతలో వర్షాకాలం వస్తుంది. రోడ్డు పనులు ఆగిపోతాయి. మళ్ళీ వేసవికాలం వస్తేనే రోడ్డు పనులపై దృష్టి పెడతారు. ప్రయాణికులకు మాత్రం అవస్థలు తప్పడం లేదని అంటున్నారు.

